గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101901

సంపుటి 16 సంచిక 241 * హైదరాబాదు 14—9—1963 శనివారం * 4 పేజీలు 7 నయాపైసలు

రాష్ట్రాలకు ఈయేడు అదనముగా మరో 50 కోటు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 13: వర్తమానార్థిక సంవత్సరంలో మరో 50 కోట్లు రాష్ట్రాలకు సహాయం ఇవ్వడానికి ప్లానింగ్ కమిషన్ సిఫారసు పై కేంద్రార్థిక శాఖ నిర్ణయించింది. అయితే ఈ సొమ్ము ఈ ప్రణాళికా కాలంలో ఇవ్వబడగల ఇతర సహాయం కింద తర్వాత సర్దుబాటు చేస్తారట, ఈ 50 కోట్ల అదనపు కేటాయింపుతో కేంద్ర సహాయం ఈయేడు 450 కోట్లదాకా పెరిగింది. మొత్తం మూడో ప్రణాళికలో ఇప్పటికి 1217 కోట్లు కేంద్రం నుండి రాష్ట్రాల కందినట్లవుతుంది.

రాజీనామాతిచ్చి నమంత్రులకు మాతనసంస్థాబద్ధ్యత

సంస్థ పునరుజ్జీవనకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సూచనలు

క్రియాశీలి సభ్యులకు కనీస విద్యాస్థాయి నిర్ణయించాలని వెల్లడి

హైదరాబాదు, సెప్టెం 13

సంస్థను పునరుజ్జీవింప చేయడానికిగాను వివిధ స్థాయిలలో గల కాంగ్రెసు కార్యాలయాలకు పని కేటాయిస్తూ సంస్థను పునర్వ్యవస్థీకరించాలనీ, శాసనసభ సంస్థాగతమైన శాఖల మధ్య పరస్పర అవగాహన, గౌరవం పెంపొందించాలని, విద్యా, శిక్షణ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం సూచించింది.

ఇంకా ఇతర విషయాలను గూడా సూచిస్తూ సంస్థను పునరుజ్జీవింప జేసేందుకు ఏ. ఐ. సి. సి. పంపిన ప్రశ్నావళిపై ఉపసంఘం తయారుచేసిన నివేదికను కార్యవర్గం ఆమోదించింది.

సంవత్సర మంతటా పెక్కుసార్లు ఎన్నికలు జరపడం, సంస్థలోని వివిధ హోదాలకు అడపా దడపా ఎన్నికలు జరిపించడం ఒక ప్రయోజనం పట్ల ఐక్యత కొరవడడం, అంతర్గతమైన విభేదాలకు విశేష ప్రచారం ఇవ్వడము. సమర్థతకు, మెరిట్‌కు, సర్వీసుకు బదులుగా వ్యక్తిగతమైన హోదాలను పరిగణించడం, పార్టీని కంట్రోలు చేయడానికి, రోజు రోజు జరిగే కృషి పట్ల పర్యవేక్షణ జరిపేదుకు సమర్థవంతమైన వ్యవస్థ కొరవడటం, ప్రతి ఒక్కరినీ ప్రభావితుల్ని చేయగలిగే విజ్ఞాన వర్గాలను ఆకర్షింప గలిగే నాయకత్వం లేకపోవడం, సంస్థకు మూలాధారులైన క్రియాశీల సభ్యుల అసమర్థత ఇత్యాది జాడ్యాలు అనేక ముకాంగ్రెసులో పేరుకు పోయినాయని ఈ నివేదిక పేర్కొంటున్నది.

క్రియాశీలి సభ్యులకు విద్యాస్థాయి

క్రియాశీలుర సభ్యులకు కనీసవిద్యాస్థాయి నిర్ణయించాలని కార్యవర్గము అభిప్రాయ పడుతున్నది. అంటే వారి కోసం నిర్వహింపబడే రాజకీయ అధ్యయన శిబిరాల ప్రిన్సిపాల్ నుండి ఒక ప్రావీణ్యత పత్రాన్ని క్రియాశీలుర సభ్యులు పొందాలి.

ఏ సభ్యుడైనా సరే క్రియాశీల సభ్యుడుగా చేర్చుకోబడేముందు అతను ఆ సభ్యత్వ కోసం పెట్టుకునే దరఖాస్తులనుస్కీనింగ్ సంఘము ఖచ్చితముగా స్క్రుటినీ చేయాలి.

గ్రామ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు మరియు సమితి ప్రాంతములోని ఆ మండలము పొందిన సమర్థులైన సభ్యులందరితో కూడిన ఒక వోటర్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా కార్యవర్గము ప్రతిపాదించింది.

సమితి కాంగ్రెసు జిల్లా కాంగ్రెసు మరియు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులను నేరుగా ఈ వ్యవస్థ ఎన్నుకొంటుంది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నేటి ఉదయము ఇక్కడ సమావేశమైనది. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ సాదత్ అలీ వెంట ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నాగార్జునసాగరుకు బయలుదేరి వెళ్ళడమువల్ల ఈ సమావేశానికి హాజరు కావడానికిగానీ చర్చలలో పాల్గొనడానికిగానీ వీలు లేకపోయినది.

ఉపసంఘము చేసిన సిఫారసులను ఏ. ఐ. సి. సి. కి పంపడానికి కార్యవర్గం నిర్ణయించింది.

వివిధ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు చేసే సిఫారసుల ప్రాతిపదికపై ఒక ముసాయిదాను రూపొందించి పి. సి. సి. లు పరిశీలించడానికిగాను మరో మూడు పంపించవలసి దిగాను కోరుతూ ఏ. ఐ. సి. సి. కి ఒక లేఖ వ్రాయడానికి కూడా నిర్ణయము గైకొనబడింది.

సంస్థను పునరుజ్జీవింప చేయడానికి అవసరమైనప్పుడు మరికొన్ని సిఫారసులు చేయడానికిగాను యీ ఉపసంఘాన్ని కోరడానికి కార్యవర్గము అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఈ ఉపసంఘములో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వి. బి. రాజు, డా॥ ఎం. చెన్నారెడ్డి, పి. వెంకటరావు, జె. చొక్కారావు (కార్యదర్శులు) ఉన్నారు.

అవినీతి విచారణపై కాంగ్రెస్ ఉప సంఘం

తొలి సమావేశంలో కొన్ని కేసుల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెం 13

కాంగ్రెస్ వాదులపైగల అవినీతి ఆరోపణల విచారణకు ఏర్పరచబడిన ఉపసంఘం నేడు తొలిమారుగా సమావేశమై కొన్ని కేసుల పరిశీలించింది. ఈ సంఘ సభ్యులలో ఒకరగు జగజీవన్ రామ్ బిహార్ నుండి ఢిల్లీకి యీ శాసనందున ఈ కేసులపై ఎట్టి నిర్ణయాలు తీసుకొనబడలేదు. రేపు జగ్‌జీవన్ రామ్ యీ ఉపసంఘ సమావేశానికి హాజరవుతారు కావున అప్పుడు తగునిర్ణయాలు తీసుకొనబడుతాయి. నేటి సమావేశానికి మురార్జీ దేశాయి కామరాజ్ నాడార్ హాజరయినారు. ఈ సమావేశములో ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి కె.కె.షా గూడా పాల్గొన్నారు.

యునైటెడ్ స్టేట్సులో భారత వ్యతిరేకప్రచారం

న్యూఢిల్లీ, సెప్టెం 13

వాషింగ్‌టన్ లోని పాకిస్తాన్ రాయబారి కార్యాలయము భారత వ్యతిరేక ప్రచారాన్ని జరుపుతున్నదని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చింది. ఈ భారత వ్యతిరేక ప్రచారాన్ని వమ్ము చేయడానికై వాషింగ్‌టన్ లోని భారత రాయబార కార్యాలయము తగు చర్యలు తీసుకుంటున్నదని వాస్తవ సమాచారాన్ని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వానికి ప్రజలకు అందిస్తున్నదని తెలిపారువీరు.

యు. ఎస్. కు మిల్లు వస్త్రం ఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 13

1961లో భారత దేశము నుండి మిల్లు తయారీ వస్త్రాలు 6 99 మిలియన్ గజాలు ఉండగా 1938 జనవరి నుండి జూన్ వరకు 25 80 మిలియన్ గజాలు ఎగుమతి అయినదని అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయిషా నేడు లోకసభలో తెలిపారు.

హాంకాంగ్-జపాన్‌ల నుండి ప్రత్తి వస్త్రాల దిగుమతిని యునైటెడ్ స్టేట్స్ తగ్గించడం వల్ల మన ఎగుమతులు పెరగడానికి ఆస్కారం ఏర్పడినదని వీరు తెలిపారు.

లోకసభకు కమ్యూనిస్టు పార్టీ విజ్ఞాపనపత్రం

ఒకకోటి రెండున్నరలక్షల మంది ప్రజలు సంతకాలు చేశారని శ్రీ గోపాలన్

న్యూఢిల్లీ, సెప్టెం 13

వేలాది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతి పరులు ఎర్రజెండా ధరించి నేటిఉదయం రామ్‌లీలా మైదానంలో పోగయ్యారు. వీరంతా పార్లమెంటుకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించుటకు మూడుమైళ్ళు ఊరేగి పు రూపములో వెళ్ళగలరు.

కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటుకు సమర్పించే నాల్గువందల పద్దములగల ఈ విజ్ఞాపన పత్రము జీవితావసర వస్తువుల ధరల తగ్గించాలని నిర్బంధ డిపాజిట్ స్కీమును ఉపసంహరించాలని, బ్యాంకులు నూనె పరిశ్రమ విదేశీ వాణిజ్యాలాంటివి జాతీయం చేయాలని జీవితపు అన్నిరంగాలను డి అవినీతిని నిర్మూలించాలని కోరుతున్నది. దీనిపై 10.2 మిలియన్ల ప్రజలు సంతకాలు చేశారు. ఈ సంతకాలను దేశవ్యాప్తముగా కమ్యూనిస్టుపార్టీ సేకరించింది.

పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులు పార్లమెంటు భవనానికి ఈ విజ్ఞాపన పత్రము కట్టలను తెచ్చారు. వీనిపై సంతకాలు చేసిన ప్రజలపక్షాన లోకసభలోనికమ్యూనిస్టుగుంపునాయకుడు ఎ. కె. గోపాలన్ లోకసభ 'నోటీసు ఆఫీసు"కు అందచేశారు. ఇవి అందచేయబడినప్పుడు లోకసభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ తిలకించారు. కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి కథనాన్ని అనుసరించి ఈ విజ్ఞాపన పత్రము 70 మణుగుల బరువు ఉన్నది.

రామ్‌లీలా మైదానమునుండి ప్రదర్శకులు ఊరేగింపు ఒకవైపు ప్రారంభమవుతుండగా లోకసభలో ప్రశ్నోత్తరాల సమయం కాగానే కమ్యూనిస్టు సభ్యుల హర్షధ్వానాలమధ్య విజ్ఞాపన పత్రాన్ని లోకసభకు అందించారు.

గోపాలన్ స్పీకర్‌కు దీనిపై హరిఓమ్ అనునాతను మరో ఒక కోటి రెండున్నరలక్షల మంది సంతకాలు చేశారని చెప్పారు.

ఈ విజ్ఞాపన పత్రంలో ప్రభుత్వము ధరల నిలకడగా ఉంచలేకపోయిందని అదనపు కార్మికులు రైతులు ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల బాధలు పెరిగాయని పేర్కొనబడినది. కిరోసిన్, పొగాకు, తేయాకు, పంచదార, ఆహార నూనెలు, వస్త్రాలు, ఆహారధాన్యాలు ఇతర జీవితావసర వస్తువులపై పన్నులు గూడా పెరిగాయని ఈ విజ్ఞాపన పత్రంలో కలదు. వీనితోడు నిర్బంధడిపాజిటు పథకము ప్రజల ఆర్థిక బాధల ఇంకా పెంచివేసిందని ఈపరిస్థితులలో ప్రజలకు సాంఘిక ఆర్థిక న్యాయం కనీస జీవనానికి అవసరమైన హక్కులు లభించడము లేదని దీనిలో వివరింపబడినది.

దక్షిణాఫ్రికాకు తూర్పు ఆఫ్రికా ఏర్ వేస్ విమానయానాల రద్దు

నైరోబి, సెప్టెం 13

తూర్పుఆఫ్రికా ఏర్ వేస్ సంస్థవారు అక్టోబర్ 12 నుండి దక్షిణాఫ్రికాకు తమ విమాన యానాలన్నింటిని రద్దు పరచనిరయించారు. ఈ ఏర్ వేస్ విమానాలరాకను దక్షిణాఫ్రికా ప్రభుత్వం కూడా నిషేధించింది.

నేడే పార్లమెంటరీబోర్డు నిర్ణయం

సీటుకు రాజీనామాఇచ్చి మళ్లీఎన్నికకు సిద్ధం కానిదే ప్రతిపక్షాలవారెవరికీ కాంగ్రెస్ సభ్యత్వం ఇవ్వరాదనికూడా అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెం 13

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపు ఇక్కడ సమావేశం జరిపి కామరాజ్ పథకం ప్రకారం కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి తీసుకోవలసిన చర్యలను నిర్ణయిస్తుందని తెలుస్తున్నది. ఈవరకే మంత్రి పదవుల నుండి వైదొలిగిన ప్రముఖులందరూ ఏయే కార్యక్రమాలు నిర్వహించాల్సిందీ కూడా రేపే నిర్ణయింప బడగలదట. పార్లమెంటరీ విభాగం, సంస్థాగత విభాగము సమన్వయ ధోరణితో కలిసికట్టుగా వ్యవహరించడానికి రాష్ట్రాల స్థాయిలోను, కేంద్రంలోను కమిటీల ఏర్పాటు కూడా సంభవమనుకుంటున్నారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీలలోకి ప్రతిపక్షాల వారిని చేర్చుకొనే విషయమై నిబంధనల్ని కూడా రేపటి పార్లమెంటరీబోర్డు సమావేశంలో నిర్ణయిస్తారని తెలుస్తున్నది. పార్టీకి నిధుల సేకరణనుగూర్చి కూడా నిర్ణయాలు తీసుకోబడుతాయట.

కామరాజ్ పథకం లక్ష్యాలదృష్ట్యా కాంగ్రెసులో చేరదలచిన ప్రతిపక్ష సభ్యుడు ముందు తన సీటుకు రాజీనామా ఇచ్చి మళ్ళీ ఎన్నికకు సిద్ధపడితే తప్ప కాంగ్రెసులో చేర్చుకోడం జరుగబోదని అభిజ్ఞులు భావిస్తున్నారు. ఇక పార్టీకి నిధుల సేకరణ విషయంలో శ్రీ అతుల్యఘోష్ అధ్యక్షతన ఏర్పాటైన 5 గురు సభ్యులకమిటీ నివేదికను పార్లమెంటరీబోర్డు ఆమోదించేసూచనలున్నాయి.

ఈ కమిటీ సూచించిన ప్రకారమైతే ఎవరెవరు సేకరించిన ధనమయినా పి. సి. సి. లకు అందజేయాలి, పి. సి. సి. లు తగు రసీదు లిస్తాయి. నిధుల సేకరణకు అధికారం కూడా ఎవరెవరికి ఇవ్వాల్సిందీ పి. సి. సి. లే నిర్ణయిస్తాయి. ఈ సూచనలనే కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదించగలదని భావించబడుతున్నది.

1963-64 లో బియ్యం సేకరణ

ఉద్ధృతం చేయుటకు ప్రభుత్వం ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెం 13

1963-64లో బియ్యం సేకరణను తీవ్రతరం చేయుటకు ఏర్పాట్లు తీసుకోవాలో ఢిల్లీలో సమావేశమైన రాష్ట్రాల ఆహారసివిల్ సప్లయిస్ కార్యదర్శుల సమావేశం చర్చిస్తున్నది. ఈ సమావేశానికి కేంద్ర ఆహార కార్యదర్శి అధ్యక్షత వహిస్తున్నారు.

కేంద్ర ఆహార కార్యదర్శి విశంకర్ బియ్యం దిగుమతుల కనిష్ఠ ప్రమాణానికి తగ్గించాలని అన్ని రాష్ట్రాలలో బియ్యం సేకరణను పెంచి నిల్వల ఏర్పరచాలని సూచించారు. రానున్న కొద్ది సంవత్సరాలలో రెండు మిలియన్ టన్నుల బియ్యం నిల్వల ఏర్పరచుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

మలేషియా నిర్మాణ సమస్య పై సమితి పరిశీలక బృందు నివేదిక

నేడే ప్రకటిస్తామని ఉథాంట్ వెల్లడి

న్యూయార్కు, సెప్టెం 13

మలేషియా ఫెడరేషన్‌లో చేరేందుకు సారవాకు, ఉత్తర బోర్నియోలు ఏ అభిప్రాయంలో ఉన్నవో పరిశీలించేందుకు పర్యటించిన ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందం నివేదిక ఫలితాలను శనివారంనాడు ప్రకటిస్తానని సమితి ఉన్నత కార్యదర్శి శ్రీ ఉథాంట్ ప్రకటించాడు.

ఈ నివేదికతో పాటు మలయా, ఇండొనీషియా, ఫిలిప్పీన్స్, బ్రిటన్‌లకు అందజేయాల్సిన వ్యాఖ్యాన సూచనలు కూడా వెల్లడించబడుతాయి.

మునుపటి నిర్ణయం ప్రకారం సెప్టెంబరు 16న మలేషియా నిర్మాణం జరుగాల్సిఉంది.

గుంటూరు ఆసుపత్రిలో యువతి ఆత్మహత్య?

గుంటూరు, సెప్టెం 13

గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 27 సంవత్సరాలవయస్సుగల స్త్రీవార్డులోని కిటికీగుండా క్రిందదూకి చనిపోయింది, ఒక పక్షం రోజుల క్రింద ఈ సంఘటన జరిగింది. పోలీసులు ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ సంఘటన జరిగిందో, మరే కారణంవల్లజరిగిందో తెలియరాలేదు.

ఈ ఆస్పత్రిలో కొంతకాలంక్రితం ప్రసూతి వార్డునుండి ఒక శిశువును కుక్క ఎత్తుకొని పోయితినడం ఆపరేషన్ వార్డులో ఒక రోగి యొక్క ఒక కాలుకు బదులు మరొక కాలు ఆపరేషన్ చేయడం బ్రతికున్న శిశువును చనిపోయినదని చెప్పి శవాల గదిలో వేయడంలాంటి సంఘటనలు జరిగినవి.

ఈ ఆస్పత్రిలో ఆగస్టు 24వ తేదీన శ్రీమతి రామరాజు వెంటక మహాలక్ష్మి ప్రసూతికై చేర్చబడి 26వ తేదీన ఆపరేషన్ జరిగి ఆడ శిశువును కన్నది, ఆగస్టు 27వ తేదీన ఈమె పై అంతస్తులోగల తన వార్డు కిటికీగుండా దూకి తలకు బలమైన గాయం తగిలి వెన్నెముక విరిగి చనిపోయింది: ఈమె కిటికీగుండా ఎందుకు దూకవలసి వచ్చిందో ఇప్పటికీ ఈ రహస్యం ఎవరికీ అర్థంకాకుండా ఉన్నది. ఈమె తల్లి కెంకమలా కాబు ఆస్పత్రిలో తన కూతురు వద్ద చికిత్సా కాలంలో ఉండెను. ఆమె కూతురు డాక్టరును రెండవ ఆపరేషన్ ఏమైనా అవసరమా అని అడిగినదని డ్యూటీ పైగల డా॥ అక్కరలేదనితెలిపాడనిఅంతకన్న తనకేమీ తెలియదని తెలుపుతున్నది.

ఈ సంఘటనకు ఆస్పత్రి అధికారుల నిర్లక్ష్యమో లేక రోగి మతిస్థిమితం తప్పడమో కారణమై ఉంటుందని తలచబడుతున్నది.

నెదర్లాండ్స్‌లో భారత రాయబారి

న్యూఢిల్లీ, సెప్టెం 13

నెదర్లాండ్సులో భారత రాయబారిగా నియమితులయిన రాజ్‌కుమార్ రఘునాథ్ సిన్హా యీ నెల 11వ తేదీనసోస్ట్‌డిజ్క్ కోటలో రాణిజూలియానాకు అధికార నియామక పత్రాలు సమర్పించారు.

ప్రభుత్వ రంగంలోనే ఎరువుల ఉత్పత్తి హెచ్చింపు

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఎరువుల ఉత్పత్తి రంగంలో ప్రయివేటు పారిశ్రామిక వేత్తలు ప్రవేశించడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపడంలేదని అందువల్లప్రభుత్వమే పబ్లిక్ రంగంలో ఎరువుల ఉత్పత్తిని హెచ్చించుటకు పూనుకుంటున్నదని నేడు లోకసభలో ఉక్కు భారీపరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం తెలిపారు.

మూడవ ప్రణాళికా కాలములో మనకుగల ఎరువుల కొరతను పూడ్చడం సాధ్యంకాదని సభ్యులు వేసిన ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిచ్చారు.

ప్రయివేటు వర్గాలు విదేశాలనుండి యంత్ర సామగ్రిని తగినంత ఋణాలను పొందడం సాధ్యం కావడంలేదనే దుననే వారు ఈ రంగములో ప్రవేశించడంలేదని చెప్పారు వీరు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీ ప్రయాణం రద్దు

హైదరాబాద్, సెప్టెం 18

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ ఢిల్లీ ప్రయాణాన్ని రద్దు పరుచుకున్నారు

జాతీయాభివృద్ధి మండలి సమావేశాలు, ముఖ్యమంత్రుల సమావేశాల నిమిత్తం రేపాయన ఢిల్లీ వెళ్ళాల్సి ఉండగా ఆ సమావేశాలు వాయిదా పడిన దున శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీ ప్రయాణం రద్దుఅయింది.

కడతల్ గ్రామంలో పశువైద్యశాల

నేడే ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెం 13

వ్యవసాయ, పశుపోషణ, అటవీ శాఖా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి రేపు 14వతేదీన కడతల్ గ్రామంలో పశువైద్యశాలకు ప్రారంభోత్సవము చేస్తారు. ఈ గ్రామము హైదరాబాదుకు 80మైళ్ళ దూరంలో, మహబూబ్ నగర్ జిల్లాలోవుంది. ఈగ్రామం శీఘ్రగతిని పాడి క్షేత్రంగా రూపొందుతున్నది. ఇక్కడ జర్సీజాతి మేలురకం పశువులు, ఋ ర్రాదు న్న పోతులు చాలా వున్నాయి.

పాలసరఫరా పథకంక్రింద ఈగ్రామములో ఒక పాలసేకరణ కేంద్రము 1961 మార్చి నుండి పనిచేస్తున్నది. ఈ పాలను 9 పరిసర గ్రామాల నుండి సేకరిస్తున్నారు. ఇక్కడ క్షీర మథన కేంద్రం ఒకటి ప్రస్తుతం నిర్మాణంలో వుంది.

పాలఅమ్మకం విషయంలోను పశువుల కొనుగోలు కయి ఋణాలను మంజూరుచేసే విషయంలోనూ పశువైద్య విషయంలోనూ సౌకర్యాలను కలిగించడం వలన రెండేండ్ల లోనే యీ కేంద్రంలో సగటున రోజుకు 270-992 లీటర్ల పాలను సేకరిస్తున్నది.

1962-63 కాలంలో కడతల్ గ్రామంలోని సహకార పాలసరఫరా సంఘం యీకేంద్రానికి రూ.85,000 విలువగల పాలను విక్రయించింది. 1961-62 కాలంలో జరిగిన అఖిల భారత పాలఉత్పత్తి పోటీలలో గెలుపొందిన యిరువురకు మంత్రి వరునగా రూ. 1,000, రూ. 500ల బహుమతులను యిచ్చారు.

బంగారం కంట్రోలు బోర్డు రద్దు?

ఇటీవల దొంగ బంగారం వ్యాపారం పెరిగే ఉండవచ్చునని శ్రీటి.టి.కె.

న్యూఢిల్లీ, సెప్టెం 13

బంగారం కంట్రోలు నిబంధనలవల్ల బంగారం దొంగ వ్యాపారం తగ్గిందని చెప్పడం కష్టమనీ పైపెచ్చు దొంగ వ్యాపారస్తులు కొత్త మార్గాలు కనిపెట్టడంతో దొంగ వ్యాపారం పెరిగే ఉండవచ్చునని నేడు పార్లమెంటు ఆర్థిక సలహా సంఘం సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రస్తావించారని తెలుస్తున్నది.

బంగారం కంట్రోలు నిబంధనల అమలునుగురించి దర్యాప్తు చేస్తున్న అధికారసంఘం నివేదిక నేడో రేపో ప్రభుత్వానికి అందుతుందని అదిచూసుకున్న పిమ్మట తాను వచ్చే వారం పార్లమెంటులో ప్రకటనచేస్తాననీ శ్రీ టి. టి. కె. చెప్పారు.

బంగారం కంట్రోలు బోర్డు రద్దు చేయబడి దాని కార్యక్రమాలు ఎక్సయిజ్ అధికారులకు అప్పగిస్తారనీ స్వర్ణకారులు 14వన్నెకన్న అధికవన్నెగల బంగారంతో ఆభరణాలు చేయడానికి అనుమతించబడుతుండనీ భావించబడుతున్నది.

ఒకప్రశ్నకు జవాబిస్తూ బంగారం కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. ఎం. కోటక్ ఒకలేఖలో రాజీనామాను ప్రతిపాదిస్తూ మరో లేఖలో తాను పదవిలో ఉండదలుస్తున్నట్లు తెలిపినట్లు శ్రీ టి. టి. కె. ప్రస్తావించారు.

స్వర్ణకారులకిచ్చిన సహాయధనాన్ని గురించి, ధరల పెరుగుదల పరిస్థితుల్ని గురించి కూడా సభ్యులు చర్చించనట్లు తెలుస్తున్నది.

రాష్ట్రాలకిచ్చిన ఋణాల్ని తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో కేంద్రం ఎంతో సానుభూతితో ఆలోచించినా ఇచ్చిన ఋణాలు సమయానికి చెల్లించని రాష్ట్రాలకూ అలాగే ఋణాలు ఇస్తూ ఉండజాలదని ఒక సూచనకు జవాబుగా శ్రీ టి. టి. కె. తెలిపారు.

కానిస్టేబుల్‌కు కండక్టరుకూ వాగ్వాదం

తూర్పు బజారులో బస్సుకు అరగంట ఆలస్యం

హైదరాబాదు, సెప్టెం 13

నేటి సాయంత్రం అఫజల్ గంజ్‌కు పోతున్న ఒక డబుల్ డెకర్ బస్సు తూర్పుబజారు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద ఒక పోలీసు కానిస్టేబుల్ కారణముగా అరగంట సేపు ఆగిపోయింది.

లక్డీకాపుల్ వద్ద ఒక కానిస్టేబుల్ బస్సు ఎక్కాడు. ఊరికే ప్రయాణం చేయనిమ్మని కండక్టరును కోరగా ఆతడు నిరాకరించాడు. దాని తో రూపాయ నోటు తీసి ఇస్తే కండక్టరు తనవద్ద అప్పుడు చిల్లరలేదనీ టికెట్ పై వ్రాసి ఇస్తాననీ డిపోకు వచ్చి తీసికోవలసిందనీ కోరాడు. దాని పై కానిస్టేబుల్‌కు కండక్టరుకూ వాగ్వాదము జరిగింది. తూర్పు బజారు పోలీసు స్టేషన్ వద్ద కానిస్టేబుల్ పదేపదే బెల్లు నొక్కి బస్సు ఆపించాడు. అక్కడ ప్రయాణీకులంతా దిగి కండక్టరును బలపరిచారు. పోలీసు అధికారులు ప్రశ్నలు వేసి దర్యాప్తు పారంభించారు.

అరగంట తర్వాత బస్సు మళ్ళీ సాగివెళ్ళింది.

వైమానికశాఖ విమానంకూలిన సంఘటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

భారత వైమానిక శాఖకు చెందిన ఒక విమానం ఈవేళ గౌహతి యూనివర్సిటీ వద్ద గల ఒకచెరువులో కూలిపోగా అందున్న ఒకే ఒకవ్యక్తి పైలట్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఎస్. డాంగే కొద్దిపాటి గాయాలతో బైటపడ్డారు.

వైద్యశాఖ సిబ్బంది కోర్కెల దినం

హైదరాబాద్, సెప్టెం 13

వైద్యశాఖాధికారులు సిబ్బంది కష్టనష్టాలపట్ల శ్రద్ధవహించడం లేదు కాబట్టి అక్టోబరు 18న కోర్కెల దినం జరుపదలిచినట్లు రాష్ట్ర వైద్య ప్రజారోగ్యశాఖ సిబ్బంది యూనియన్ ఐ. ఎన్. టి. యు. సి. అనుబంధ సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి నేడు విలేఖరులకు తెలియజేశారు

వైద్య ప్రజారోగ్య శాఖలోను దానికిచెందిన ఆసుపత్రులు, వైద్యశాలల్లోను మొత్తం 20 వేల మంది పనివారున్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి వాసవదా తీర్పు ప్రకారం గుర్తించబడని యూనియన్‌ల వారు గుర్తించబడని యూనియన్‌లో సేరకావలసిందేననీ కాగా భిన్న యూనియన్‌ల సమస్యేలేదనీ కూడా శ్రీ వెంకటస్వామి ప్రస్తావించారు.

సిబ్బంది కోర్కెలు 20 వరకూ ఉన్నాయనీ వాటిని మాజీ ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆమోదించారనీ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా చేసిందిగాని అవి అమల్లోకి తేబడడంలేదనీ ఆయన తెలిపారు.

చిలీమంత్రివర్గం రాజీనామా

శాంటియాగో, సెప్టెం 13

చిలీ మంత్రివర్గం గతరాత్రి రాజీనామా చేసింది.

ప్రభుత్వపక్షానికిచెందిన సెనేటర్లు ఆగస్టు 23 నుండి సమ్మె చేస్తున్న ఆరోగ్యశాఖ సిబ్బంది నిమిత్తం ఒక ప్రత్యేకఋణాన్ని అభ్యర్థించగా మంత్రి వర్గం నిరాకరించింది. తద్వారా సిబ్బంది నేటినుండిపనిలోకి రాదలిచినట్లు వెల్లడి చేసింది. ఆరోగ్యశాఖ సిబ్బంది కోర్కెల్ని ప్రభుత్వం ఆమోదించజాలదనీ వారికోర్కెలు తీర్చేధన స్తోమత ప్రభుత్వవద్ద లేదనీ మంత్రివర్గం తెలిపింది.

మంత్రివర్గం రాజీనామా అధ్యక్షుడు జార్జి అలెస్సాండ్రి లోద్రిగూరు అందజేయబడింది.

సెంట్రల్ రైల్వే ప్రకటన

భారతాధ్యక్షుని తరఫున ఇండియన్ రైల్వేల చట్టంలోని 55, 59 సెక్షన్ క్రింద హైదరాబాద్ గుడ్స్ ఆఫీసులోని నోటీసు బోర్డుపై ప్రకటించబడిన జాబితా ప్రకారం, హైదరాబాద్ గుడ్స్‌షెడ్‌లో ఎవరికీ అప్పగింపు లేక, సంబంధించక యున్న వస్తువులను 29-8-63 ఆదివారం ఉ॥ 10-00 గం. వేలం వేయబడును. వేలంనకుగల వస్తువుల రకం పరిమాణం, సరైనవని నిరూపించుటకు రైల్వే అధికార్లు బాధ్యత వహించరు మరియు వేలమునకుగల వస్తువుల నిలిపివేయుటకు కలిగియున్నారు. వేలంనకుగల వస్తువులను 29-9-63 శనివారం ఉ॥ 11-00 నుండి 1-00 గం. మ॥ 2-00 నుండి 5-00 గం. మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

మాస్కో నుండి భారత త్రైమాసిక పత్రిక

న్యూఢిల్లీ, సెప్టెం 13

భారత దృక్పథాన్ని వివరించే ఒక త్రైమాసిక పత్రికను మాస్కో నుండి ప్రచురిచుటకు సోవియట్ యూనియన్ అనుమతించినది. ఈ ప్రచురణ వివరాలు రూపొందించబడుతున్నాయని విదేశీ వ్యవహారాల మంత్రాంగములోని స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న రాజ్యసభలో ఎ. డి. మణి వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చినది.

గవెజల్లి మున్సిపాల్టీ అధ్యక్షుని ఎన్నిక

(గోలకొండ పత్రిక విలేఖరి)

సిద్దిపేట, సెప్టెం 13

ఈ మధ్య గజవెల్లి మున్సిపాల్టీ సమావేశము తహసీల్ దారు అధ్యక్షతనజరిగింది. శ్రీ బి.బాలయ్య ఏకగ్రీవముగా ఎన్నికైనారని తెలుస్తున్నది. మాజీ అధ్యక్షులపైన అవిశ్వాస తీర్మానము మంజూరిని పురస్కరించుకొని కొత్తగా అధ్యక్షుని ఎన్నిక జరిగినది.

అంగోలా ప్రవాస ప్రభుత్వం

సెనగల్ గుర్తింపు

డాకర్, సెప్టెం 13

హోల్డెన్ రాబర్టో నాయకత్వంలో ఏర్పడిన అంగోలా ప్రవాస ప్రభుత్వాన్ని సెనగల్ ప్రభుత్వం గుర్తించ నిర్ణయించింది.

సెనగల్ ప్రధాని లియోపాల్టు సెడర్ సెడగర్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయము తీసుకొనబడింది.

సాయిబాబా "మహాసమాధి దినం"

సెప్టెంబరు 28 నాడు

హైదరాబాదు, సెప్టెం 13

శ్రీ సాయిబాబా "మహాసమాధి దినం" సెప్టెంబరు 28నాడు దేశంలోని అన్ని కేంద్రాలలో జరుపాలని మద్రాసులోని స్వామికేశవయ్యాజీ ఆదేశిస్తున్నారు.

లెక్కల పరీక్షలలో హెచ్చుమంది విద్యార్థులు తప్పడానికి కారణాలు

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఉన్నతపాఠశాల స్థాయిలో లెక్కల పరీక్షలలో చాలా మంది విద్యార్థులు తప్పుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసుననీ, ఆయారాష్ట్ర సెకండరీ విద్యా సంస్థలతోనూ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతోనూ సంప్రదించి భారత ప్రభుత్వం ఇలా విద్యార్థులు తప్పడానికి కారణాలేమిటో తెలుసుకోడానికి ప్రయత్నించిందనీ లోక్ సభలో శ్రీ వారియర్, శ్రీ వాసుదేవన్ నాయర్, శ్రీ దినేష్ భట్టాచార్య, శ్రీ యశపాల్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీరు సమాధానం ఇస్తూ తెలియచేశారు.

పాఠశాలలలో గణిత బోధనప్రమాణాలను మెరుగుపరచ చెయ్యడానికి ప్రభుత్వము తీసుకొన్న చర్యలలో ఉపాధ్యాయుల విజ్ఞానాభివృద్ధి నిమిత్తము గోష్ఠుల ఏర్పాటు, ఉత్తమ తరగతికి చెందిన ఉపాధ్యాయులను ఉద్యోగాలలో చేర్చుకోవడం, కేంద్ర పాఠ్యగ్రంథ పరిశోధన వ్యవహారాల కార్యాలయం చేసే పరిశోధన ద్వారా పాఠ్యగ్రంథాలను మెరుగు పరచడం వంటివి ఉన్నాయని కూడా ఈ సందర్భంగా కేంద్ర విద్యామంత్రి తెలియజేశారు.

మలేసియా ఫెడరేషన్ ప్రారంభోత్సవం

భారత దేశ పక్షాన శ్రీమతి లక్ష్మీమీనన్ హాజరు

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఈ నెల 16వ తేదీన కౌలాలంపూర్ లో జరిగే మలేసియా ఫెడరేషన్ ప్రారంభోత్సవానికి భారత ప్రతినిధిగా విదేశీ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ హాజరవుతారు. శ్రీమతి మీనన్ సెప్టెంబరు 15 న కౌలాలంపూరు చేరుతారు. మలేసియా ప్రారంభోత్సవాలు సెప్టెంబరు 19 వరకు జరుగుతాయి.

సవరణ

నిన్నటి గోలకొండ పత్రిక 6వ పేజీలో ప్రచురితమైన జోగిపేట పురపాలక సంఘ ఆక్షేపాయి పన్ను విధింపు సవరణ వార్తలో 5 శిట్లర్ల పాలకు పైగా పన్ను విధించుటకు మరియు 5 శిట్లర్లకు తక్కువ వున్న పాలపై పన్ను రద్దుచేయుటకు తీర్మానించినట్లుగమనించ ప్రార్థన.

శోభకృత్ సం॥ భాద్రపద బ॥ ద్వాదశి రా 12-52 పుష్యమి ప 3-14 తె వ 4-22 మొ: 6-1 వరకు (శాలివాహన శకము: 28-6-1885) 14-9-1968 శని వారము

"సకల లోకములను సదశ్వంబు కరణి ధావనము సేయుచుండుఁ బ్రధానమింతయెఱిఁగి జననాథ యెవ్వరినెచట నుండు వారలనువార మమ్మాట వలను సెపుమ."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14 సెప్టెంబరు 1968

శని వారము

బొగ్గారో ఉక్కు కర్మాగారం

—(o)—

అనుకొనిన ప్రకారము మనకు బొగ్గారో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి అమెరికా నుండి సహాయము లభించలేదు. అసలు పథకము ప్రకారము బొగ్గారో ఉక్కు కర్మాగారం భిలాయి, దుర్గాపూర్ కర్మాగారాలకంటె చాలా పెద్దది; ప్రపంచములోని రెండు మూడు పెద్ద కర్మాగారాలలో ఒకటిగా బొగ్గారో ఉక్కు కర్మాగారము పథకము తయారు చేయబడినది. ఇంత బ్రహ్మాండమైన కర్మాగారాన్ని మనదేశము స్వయముగా నిర్మించుకొనలేదు గనుక అమెరికా ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అర్థించ వలసి వచ్చినది. మన అభ్యర్థనను అధ్యక్షుడు కెన్నెడీ ఆయన ప్రభుత్వము సానుభూతితో పరిశీలించినది; బొగ్గారోవంటి ఉక్కు కర్మాగారము భారత దేశపు ఆర్థిక వ్యవస్థకు అవసరమా? ఒకవేళ అవసరమయినచో యింతటి ఉక్కు ప్రాజెక్టుకును మన ఆర్థికవ్యవస్థయి ముడ్డుకొనగలదా? బొగ్గారో ఉక్కుకర్మాగారానికి అవసరమైన బొగ్గు, ఇనుము, నీరువంటి ముడి సరుకులు సమృద్ధిగా లభ్యము కాగలవా? యిటువంటి యక్షప్రశ్నలెన్నో అమెరికా ప్రభుత్వమును సందేహడోలలో పడవేసినవి ఇటువంటి ప్రశ్నలన్నింటికిని సమాధానములు వెతుకడానికి అమెరికా ప్రభుత్వము నియమించిన ప్రవీణుల సంఘాలు రెండు మూడు సంవత్సరాల పాటు పరిశీలనలు జరిపి కాలక్షేపము చేసినవి.

మొత్తానికి బొగ్గారో ఉక్కు కర్మాగారము విషయమున అమెరికా ప్రభుత్వము, అధ్యక్షుడు కెన్నెడీ అనుకూలతచూపినప్పటికిని లాభము లేక పోయినది బొగ్గారో ఉక్కు కర్మాగారమును ప్రభుత్వ రంగములో నిర్మించరాదని అమెరికా ప్రజాప్రతినిధుల సభ (కాంగ్రెసు) మంకుపట్టు పట్టినది. బొగ్గారోవంటి కీలకమైన భారీపరిశ్రమను మన దేశములోని ప్రయివేటు పెట్టుబడిదారుల హస్తగతము చేయవలెనని అమెరికా ప్రజాప్రతినిధుల కోరిక; నిజానికి మన దేశములోని ప్రయివేటు పెట్టుబడిదారులకు యీ వింత కోరిక యెంతమాత్రమును యిష్టము లేదు. అయినప్పటికిని అమెరికా ప్రజాప్రతినిధులు తమ మొండి వైఖరిని వదలిపెట్టలేదు; ప్రపంచపు తీరు తెన్నులను గమనించకుండా "సోషలిస్టు పద్ధతి" లో భారత ప్రభుత్వము నిర్మించ దలచిన బొగ్గారో ఉక్కు కర్మాగారానికి తమ దేశము సహాయము చేయకూడదని అమెరికా ప్రజాప్రతినిధుల సభ నిర్ణయించినది. ఈనిర్ణయమును గురించి మనము యిప్పుడు వ్యాఖ్యానించనక్కరలేదు; కాలమే యీ నిర్ణయపు మంచిచెడ్డలను నిర్ధారించగలదు.

బొగ్గారో కర్మాగార నిర్మాణానికి సహాయ పడవలసినదిగా అమెరికాకు యింతకు పూర్వము మనము చేసిన అభ్యర్థనను భారత ప్రభుత్వము ఉపసంహరించుకొనినది; యిది చాల వివేకవంతమయిన చర్య. ఇట్టి చర్యను తీసుకొనినందుకు భారత ప్రభుత్వమును అభినందించక తప్పదు. అమెరికా సహాయ నిరాకరణను మనము ప్రతిష్ఠ సమస్యగా పరిగణించ నక్కరలేదు. బొగ్గారో కొరకు అమెరికాతో మనకుగల స్నేహ పూర్వక సంబంధాలను చెడగొట్టుకొనుట విజ్ఞత కాబోదు. అమెరికా ప్రజాప్రతినిధుల సభ సహాయమును తిరస్కరించినంత మాత్రమున కొంపలు మునిగిపోవు ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినట్లు బొగ్గారో నిర్మాణము జరుగుట నిశ్చయము. ప్రస్తుతానికి నలుబది లక్షలటన్నుల ఉక్కుకర్మాగారముగా బొగ్గారోను నిర్మించ వలెనని భారత ప్రభుత్వము ఉద్దేశించుచున్నది. ఇందుకొరకు అవసరమయిన యంత్ర పరికరాలలో నూటికి యెనుబదివంతులు మన దేశములోనే ఉత్పత్తి కాగలదని అంచనా; 227 కోట్ల రూపాయల వరకు విదేశీ ద్రవ్య మారకము గూడ అవసరము కాగలదట. ఈ విదేశీ ద్రవ్య మారకపు అవసరమును పెండర్లు పిలుచుట ద్వారా తీర్చుకొనవచ్చును ఏది యెటులైనను మనము బొగ్గారో ఉక్కు కర్మాగారమును నిర్మించక తప్పదు. రోజు రోజుకు విస్తృతమగుచున్న మన పారిశ్రామిక రంగానికి బొగ్గారో అత్యంత ఆవశ్యకము. అంతేగాక ఒకవిధముగా బొగ్గారో నిర్మాణముతో మన దేశపు గౌరవము, స్వతంత్ర ప్రతిపత్తి గూడ ముడి వేసుకొని యున్నవి.

జాతీయవిద్యార్థి సైనిక దళ దినోత్సవం

అక్టోబరు 20వ తేదీన నిర్వహణ

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఈసంవత్సరం అక్టోబరు 20వ తేదీన జాతీయ విద్యార్థి సైనిక దళ దినోత్సవము జరుగుతుంది. మున్ముందుకూడా ప్రతిసంవత్సరం అక్టోబరు 20వ తేదీననే ఈ ఉత్సవం నిర్వహించబడుతుంది.

గత సంవత్సరం సరిగ్గా అక్టోబరు 20వ తేదీననే చైనా ముష్కరులు భారతదేశ సరిహద్దులపై పెద్దఎత్తున దురాక్రమణ జరిపారు. దేశములోని అన్ని ప్రాంతాలలోనూ ఈ తేదీన జాతీయసమైక్యతా దినోత్సవం కూడా జరుపుకొంటున్నారు.

దేశంలో అన్ని ప్రాంతాలలోనూ జాతీయ విద్యార్థి సైనికదళ సభ్యులు ఈ దినోత్సవం అత్యంతనిష్ఠతో జరపాలని జాతీయ విద్యార్థి సైనిక దళాల డైరెక్టరు జనరల్ ఆదేశాలు పంపారు. దేశంలో అన్ని పట్టణాలలోనూ జరిగే పతాకవిన్యాసాలలో బాలబాలికలు పాల్గొంటారు. జాతీయ విద్యార్థి సైనిక దళాల క్రమశిక్షణ ఎటువంటిదో హెచ్చుమంది ప్రజలు బాగా అవగాహన చేసుకొనే దురవకాశం కలిగించే విధంగా ఈ విన్యాసాలు నిర్వహించేందుకు పురపీఠములు ఎంచుకొంటారు. దీనితోపాటు వివిధ విభాగానికి చెందిన సైనికవిద్యార్థులు, ఎన్.సి.సి. రైఫిల్ దళాలకు చెందిన విద్యార్థులు రైఫుళ్ళు ధరించి నడుస్తారు. పెద్దనగరాలలో ఈ పతాక విన్యాసాలు వేరువేరుగా వివిధ ప్రాంతాలలో నిర్వహించబడతాయి. పతాకవిన్యాసకులతో వాద్యబృందం కూడా వుంటుంది.

ఖద్దరు పై ఇచ్చే రిబేటు

గ్రామ పరిశ్రమల సంఘంచే విధాన వివరణ

బొంబాయి, సెప్టెం 13

ఖద్దరు, గ్రామ పరిశ్రమల సంఘం ఇక్కడ వెల్లడిచేసిన విధాన వివరణలో ప్రస్తుతం ఇస్తున్నట్లుగా ఖద్దరు అమ్మకంపైకాక ఖద్దరు నేత ఖర్చులపై సబ్సిడీ ఇవ్వాలనే ప్రతిపాదన ఫలితంగా ఖద్దరు భవిష్యత్కార్యక్రమం విషయంలో వచ్చిన కొన్ని అపోహలను తొలగించడం జరిగింది.

ఏ పరిస్థితులలోకూడా సంప్రదాయ సిద్ధమైన పాత చరఖాను విడనాడడం జరగదని ఈ వివరణలో స్పష్టం చేయబడింది. అదేవిధంగా పాత చరఖా మూలముగా జరిగే ఉత్పత్తిని కేవలం స్వయంపోషకత్వం స్థాయికి పరిమితం చెయ్యాలని ఉద్దేశించడంలేదని కూడా ఇందులో స్పష్టం చేశారు.

అంబరుచరఖా ద్వారా జరిగే నూలు ఉత్పత్తి విస్తరణపై కూడా ఎటువంటి ఆంక్షలూ లేదు. పైపెచ్చు అవసరమైతే విదేశీ సాంకేతికజ్ఞుల సలహా తీసుకొని నూలు ఉత్పత్తిదారుకు రోజుకు సగటున ఒక రూపాయి ఆదాయం లభించేవిధంగా అంబరు చరఖాను మెరుగుపరచడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. "ఇప్పటికే పంపిణీ అయిన ప్రతి అంబరు చరఖాను కూడా మెరుగుపరచాలని మా కోరిక" అని కూడా ఈ వివరణలో పేర్కొనబడింది.

నవమార్గ దృక్పథం, గ్రామ ఐక్యతా కార్యక్రమం ఈ రెంటినీ ఇంకా ఎక్కువ ఉత్సాహంతో ఇంకా కట్టుదిట్టంగా నిర్వహించాలనీ, జాతీయ ప్రణాళిక తాలూకు సాధారణ ఉత్పత్తి కార్యక్రమం క్రింద కూడా ఖద్దరు అమ్మకానికి ఎంతో అవకాశం కల్పించబడిందనీ, పాత చరఖాలు, అంబరు చరఖాల ద్వారా ఉత్పత్తి అయ్యే నూలు, ఆ నూలుతోనేసే వస్త్రాలకూ ఎటువంటి ఇబ్బంది లేకుండా మార్కెటింగ్ సౌకర్యము కల్పించబడగలదని అన్ని ఖద్దరు సంస్థలకు, రాష్ట్ర మండళ్ళకు ఈ సంఘము హామీఇస్తున్నదని ఈవివరణలో తెలియచేయబడింది.

అయితే వీటి నుంచి ఈ సంఘము ఆశిస్తున్నదల్లా ఒక్కటే. అదేమంటే "ఇలా ఉత్పత్తి అయ్యేనూలు, వస్త్రాల పరిమాణానికి తగ్గకూడదు. ఇలా జరిగితే దానివల్ల ఆర్థికంగా నష్టము రావడమేకాక నూలు ఉత్పత్తిదారు పేరు, నేత పారిశ్రామికుల పేరు దెబ్బతిటుంది. భారతదేశంలో నూలు ఉత్పత్తిదారులు, నేత పారిశ్రామికులు ఎంతో మంచి వస్త్రాలు తయారుచేస్తారని పూర్వము నుంచే గొప్ప పేరు ప్రతిష్ఠా ఉన్నాయి. ఆ పేరు ప్రతిష్ఠలను నిలబెట్టుకోవలసిఉన్నది.

అక్టోబర్ లో గాంబియాకు స్వపరిపాలన

బాతుర్స్టు, సెప్టెం 13

ఈ సంవత్సరం అక్టోబర్ 4 వ తేదీన గాంబియాకు అంతరంగిక స్వపరిపాలనాధికారం ఇవ్వబడుతుందనిగతరాత్రి గాంబియా ప్రధాని డేవిడ్ క్వెసిజావారా ప్రకటించాడు.

ఇండియానదీజలాలు సప్లయిచేసినందుకు పాకిస్తాన్ హర్షం

రావల్పిండి, సెప్టెం 13

సింధూనదీ జలాల ఒప్పందానికిఅనుగుణముగా ఇండియా నదీజలాలు వదిలినందుకు తనకు సంతృప్తికరంగాఉందని సింధు నదీ కమీషన్‌లోని పాకిస్తాన్ బృందం నాయకుడు శ్రీ హామీద్ ఇక్కడ అన్నారు.

ఈ కమీషన్ తరువాయి సమావేశం వచ్చే సంవత్సరం మార్చినెలలో న్యూఢిల్లీలోజరుగుతుందని ఆయనఅన్నారు.

గత కొద్ది రోజులుగా ఇక్కడ భారత - పాకిస్తాన్ ప్రతినిధుల వర్గాల తరఫున జరిగిన సమావేశంలో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిగినాయని పేర్కొనబడింది.

శ్రీ వేముల కూర్మయ్యకు పుష్పకా వియోగం

హైదరాబాద్, సెప్టెం 13

సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు, మాజీమంత్రి, ప్రస్తుతం లఘుపరిశ్రమల బోర్డు అధ్యక్షులుఅయిన శ్రీ వేముల కూర్మయ్య పుత్రిక శ్రీమతి జ్యోతి (20) అకాలమరణం చెందింది. భర్త దుర్గాపూర్ స్టీల్ ఫ్యాక్టరీలో ఇంజనీరు. వివాహమై మూడునెలలు మాత్రమే అయింది. భర్తతో దుర్గాపూర్‌లోవుంటూ ఈనెల తొమ్మిదవ తేదీన అగ్నిప్రమాదానికి గురై కొద్ది గంటలలో తనువుచాలించింది.

వేములవాడ పంచాయత్ సమితి ఉపాధ్యాయులు

జూన్ నెల వేతనాలు ఇంకా అందని వైనం

హైదరాబాద్, సెప్టెం 13

వేములవాడ పంచాయత్ సమితి ఉపాధ్యాయులు 80 మందికి 1968 జూన్ నెల జీతం ఇంత వరకు దొరకలేదు.

వీరికి చెల్లించ వలసిన వేతనము మొత్తం రూ. 9 వేలు (జూన్ నెలవి) పంచాయత్ సమితి క్లర్కు ఒకరు జులై నెలలో దుర్వినియోగం చేశారు. దీని ఫలితంగా ఈ ఉపాధ్యాయులకు వేతనాలు దొరక లేదు.

ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి వేములవాడ వీధుల గుండా ఈ నెల 8వ తేదీన డి. రాజన్న, డి.మల్లేశం నాయకత్వంలో ఊరేగింపు తీశారు.

తర్వాత ఉపాధ్యాయులు ఒక సమావేశాన్ని జరిపి సమితి జనరల్ ఫండ్ నుండి ఉపాధ్యాయుల జూన్ నెల వేతనాలు ఇవ్వాలని లేనిచో చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఒక తీర్మానం ద్వారా హెచ్చరిక చేశారు.

మేయర్ ఎన్నికలో తలఎత్తిన సమస్యపై సెప్టెంబర్ 19 నాడు చర్చ

హైదరాబాద్, సెప్టెం 13

ఆటివల మేయర్ ఎన్నిక సందర్భములో తలఎత్తిన వివిధ సమస్యలను పరిశీలించడానికి సెప్టెంబరు 19 నాడు నగర పురపాలక సంఘ బోర్డు సమావేశాన్ని తాను ఏర్పాటు చేశానని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తెలిపారు.

చైనాలో నెలసరి తిండిరేషన్ వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 13

చైనానుంచి హాంకాంగ్ చేరుకునే యాత్రికులు చైనాలో తిండికొరత గురించి కథలు కథలుగా చెపుతారు.

"చైనాలో 39 సంవత్సరాలనుంచి వుంటూ, చైనా దేశస్థుణ్ణి వివాహమాడిన ఒక జర్మన్ వనిత, నాలుగు సంవత్సరాలపాటు ప్రయత్నించిన మీదట చివరకు చైనా విడిచి వెళ్ళటానికి అనుమతిపొందింది"అని పాదర్ జేమ్స్ ఎఫ్. స్మిత్ ఎస్. ఎం. "సంజే ఎగ్జామినర్"లో వ్రాశాడు. హాంకాంగుకు చేరుకున్న తర్వాత ఆ వనిత క్రిందటి సంవత్సరం ఆమెకు యివ్వబడిన నెలసరి తిండిరేషను వివరించింది. ఒక కోడిగుడ్డు, రెండు బొన్సులు మాంసం, రెండుబొన్సులునూనె,రెండు బొన్సులు పంచదార, అరబొన్సువెన్న, 25 పౌన్‌లు ధాన్యం, పది పౌన్‌లు కూరలు-యిదీ ఆమె ఆహారం.

ఆర్థికాభివృద్ధి పట్ల ప్రజల ఆసక్తి అత్యంత ప్రధానం

"ఇజా"లు నిష్ప్రయోజనమనీ, క్రియావాదం ఒక్కటే నేడవసరమని రాయబారి బౌల్స్ అభిభాషణ

మద్రాస్, సెప్టెం 13

ఏ దేశంలోనైనా ఆర్థికాభివృద్ధి కృషి జయప్రదంగా జరగాలంటే ఆ దేశపు ప్రజలు ఆ అభివృద్ధి తమదేనని భావించి ఉత్సాహంతో ఆసక్తితో పూనిక వహించి కృషి చేయటము ముఖ్యావసరమని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఇక్కడ చెప్పారు.

రాయబారి బౌల్స్ మద్రాసు విశ్వవిద్యాలయపు పరిశోధకుల సంఘ సమావేశంలో చేసిన ప్రసంగంలో ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కొన్ని సూత్రాలను వివరిస్తూ పై విధముగా చెప్పారు.

విశ్వవిద్యాలయపు శత వార్షిక మందిరంలో జరిగిన ఈ సమావేశానికి వైస్-ఛాన్సలర్ డా॥ లక్ష్మణస్వామి ముదలియార్ అధ్యక్షత వహించారు.

ప్రజలలో అభివృద్ధి కృషిపట్ల గట్టి ఉత్సాహమూ, ఆసక్తీ, ఉండవలసిన అవసరాన్ని గురించి చెబుతూ, తమకు తాము సహాయం చేసుకొనగోరి దేశాలకు సహాయం అందజేయటంలోనే అమెరికాకు ముఖ్యంగా ఆసక్తి ఉందన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలము నాటి నుంచి విదేశాలకు సహాయం చేయటంలో అమెరికా కృషిని నిరసిస్తూ శ్రీ బౌల్సు దేశాలకు రాజకీయ కారణాలతో సహాయంచేసి, అట్టిదేశాలు స్వీయ ప్రయత్నాలేమీ చేయని సందర్భాలలో అభివృద్ధి కృషి విఫలమైందన్నారు. అప్పటినుంచి అమెరికా ఇతర దేశాలకు సహాయం చేయటంలో అంతకంటే మంచిప్రమాణాలను పాటిస్తూ వస్తున్నదన్నారాయన.

అమెరికా ఆదర్శం

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఈ కృషి అంతా జయప్రదం కావటం మా అమెరికన్‌లకు అతి ముఖ్యం. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కల్గి ఉండి తాము సాధించిన విజయాలు చూచుకొని గర్వపడునూ, తాముభారతీయులమని, భారతీయనులమని పేరొందియనులమని-ఇట్లా తమను తాము తాము గర్వపడగల స్థితిగల్గి సంతుష్టి, సంతోషాలతో విలసిల్లే దేశాల సముదాయముగా ఈ ప్రపంచం రూపొందటము మా అమెరికన్‌లకు చాల ముఖ్యం".

ఇండియా కృషికి ప్రశంస

అమెరికా సహాయాన్ని సద్వినియోగపరచుకొనటంలో ఇండియా కృషిని ప్రశంసిస్తూ శ్రీ బౌల్సు ఇట్లా ఉత్తమ కృషి చేస్తున్న పదిపన్నెండు దేశాలలో ఇండియాదే అగ్రతాంబూలమన్నారు. ఇండియాకు ఈనాడు అమెరికా నుంచి ప్రత్యేకంగా ప్రాధాన్యతతోను ముడిపెట్టని సహాయం లభిస్తున్నదంటే అది ఇండియా సామర్థ్యానికి కితాబు వంటిదన్నారు.

దేశస్థితికు గ్రామీణప్రాంతాలుర ఆధారభూతమైనవని అంటూ, దేశ పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయరంగ విజయమూలాధారంగాఉంటుందన్నారు శ్రీ బౌల్సు. ఈ విషయంలో అమెరికా, జపానుల ఉదాహరణను ఆయన పేర్కొన్నారు.

అమెరికా జనాభాలో తొమ్మిదిశాతం మందే దేశానికి సరిపోగా, ఇతర దేశాలనేకపు అవసరాలను తీర్చటానికి కూడా సరిపోయినంత ఆహారం పండిస్తున్నారనీ, కాగా సోవియట్ యూనియన్‌కి సరిపోయినంత ఆహారాన్ని పండించటానికి ఆ దేశ జనాభాలో 41 శాతందుది వ్యవసాయ మీద పనిచేస్తున్నారనీ అన్నారు.

జపానులో గ్రామీణసమాజం ఉజ్జ్వలమైనదిగా అభివృద్ధి చెందిందనీ,ఇందుకు జనరల్ మెకార్థర్ ప్రవేశపెట్టిన భూసంస్కరణలు చాలవరకు కారణమని శ్రీ బౌల్సు అన్నారు. ఇట్లా వ్యవసాయము అభివృద్ధి చెందుటకు కనుకనే జపానులో గొప్పపారిశ్రామికాభివృద్ధి సాధ్యమైందన్నారాయన.

క్రియావాదం

అభివృద్ధి కృషిలో క్యాపిటలిజమ్, కమ్యూనిజమ్, సోషలిజం అంటూ జబ్బలు చరుచుకోవటమువల్ల ప్రయోజనము లేదన్నారు శ్రీ బౌల్సు.

"నా దృష్టిలో ఉపయోగమైందల్లా క్రియావాదం ఒక్కటే" అనీ జాతీయాభివృద్ధి కృషిలో ప్రభుత్వ ప్రయేటు రంగాలమధ్య సమస్థితి ఇందులో ఉంటుందనీ అన్నారు. పెరిగిన దేశసంపద ప్రజలందరి అనుభవానికి రాకపోతే తలసరి సగటు ఆదాయము పెరిగినా బరిగేదేమీ ఉండదన్నారు.

ఇండియా పరిస్థితి

ప్రస్తుతము ఇండియాను చూస్తే పెరుగుతున్న జనాభా, దారిద్ర్యము, నిరక్షరాస్యతా ఒక ప్రక్క, అసాధారణముగా సాధించబడిన అభివృద్ధి ఒక ప్రక్క కనపడుతున్నవన్నారాయన.

తాను ఇదివరలో ఇండియాలో రాయబారిగా ఉన్నప్పటికీ ఇప్పటికీ ఈ దేశములో పారిశ్రామిక ఉత్పత్తులు రెట్టింపూ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మూడు రెట్లూ, పాఠశాలల సంఖ్య రెండు రెట్లూ, ఇంజనీరింగు విద్యాలయాల సంఖ్య నాలుగు రెట్లూ పెరిగినవనీ, కాగా మలేరియా వ్యాధి బాగా తగ్గిపోయిందనీ అన్నారు. వేగం తక్కువే అయినా ఇండియా నిస్సందేహముగా పురోగమిస్తూ సంఘటిత దేశముగా రూపొందుతున్నదని అన్నారాయన.

అంతకుముందు డా॥ లక్ష్మణస్వామి ముదలియార్ రాయబారి బౌల్సుకి స్వాగతం చెబుతూ విద్యారంగములో హెచ్చుగా అమెరికన్‌లు ఇండియాకు భారతీయులు అమెరికాకు వచ్చిపోతుండటాన్ని ప్రస్తావించారు. ఇది సాధ్యపడేట్లు చేసిన అమెరికా ప్రభుత్వానికి అమెరికాలోని వితరణ సంస్థల ప్రోత్సాహపనులకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ బౌల్సు సతీసమేతముగా బుధవారము మధ్యాహ్నము మద్రాసు వచ్చారు.

లేఖావళి

కల్వకుర్తి బి.డి.ఓ అక్రమ నడతలు

ఆర్యా!

మహబూబునగరము జిల్లాలోని కల్వకుర్తి తాలూకా బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ (బి. డి. ఒ) తన అధికారములను, దుర్వినియోగపరచుకొనడము చాలా శోచనీయం. మీదు మిక్కిలి భరించుటకు బహు కష్టముగా యున్నది.

ఈ బి. డి. ఒ. ప్రభుత్వవాహనమును తన స్వంత పనులకై ఉపయోగించుచున్నాడు. ప్రభుత్వ జీపుపైనే పార్థనా మందిరములు, మున్నగు ప్రాంతాలకు వెళ్తాడు. యెవరైన, యిది యేమియని యడిగిన నన్నుఅడుగుటకు నీకేమి అధికారమని గదమాయిస్తాడు.

నేటి బాలబాలికలను, భావి భారత పౌరులుగా తీర్చి దిద్దగల, భాధ్యత భుజస్కంధములపై కల, గౌరవనీయ ఉపాధ్యాయులను ఈ బి.డి.ఒ అక్రమ తతాదిలాలకు గురి చేయుతు నానా యిబ్బందులకు గురి చేయుచున్నాడు. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారముగా, ఏ ఉపాధ్యాయుడికైనను విద్య బోధించుటము, మానిపించి కార్యాలయమందు ఉంచుకొనుట తప్పుగదా! అయినప్పటికిని, ఈ అధికారి, తనకు అనుకూలురు ఐన ఉపాధ్యాయులను కార్యాలయ మందు ఉంచుకొన్నాడు. యిది ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘనం కాదా?.

ప్రభుత్వము కోట్లకొలది రూపాయలు వ్యయపరచి ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యగరపుటకై ప్రతిగ్రామములో ఉచితనిర్బంధ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుచేసి, ఉపాధ్యాయుల నియమించక ఈ నడుమంతరము అధికారి, అట్టి పాఠశాలలను మూయించి, ఉపాధ్యాయులను, కార్యాలయములందు నియమించుట ప్రజలకు యెత్తద్రోహము చేయుటే కాదా యతగల వారు ఆలోచించవలయును.

జూనియర్ నాన్ కూడా ఇతనికి సహాయపడి, ఉపాధ్యాయులకు తీరని నష్టము కలిగించుట సహించరానటువంటిది.

అంతేగాకుండగా ప్రభుత్వభాధ్యత గల ఒక ఉన్నత అధికారియే మత కలహములకు మూల కారకుడై పలు మతముల, ప్రజల హృదయములందు మత ద్వేషమనే, విష బీజముల నాటుట యెంతవరకు సబబో ఆలోచించవలసిన విషయము.

కనుక యిటువంటి అధికారికి ఎన్ని హెచ్చరికల చేసినప్పటికిని, వాటిని లెక్కించక తన యిష్టానుసారముగా నడుచుకొన్నాడు.

కనుక బాధ్యత గల ప్రభుత్వ అధికారులు, ఈ బి. డి. ఒ. పై తగుచర్యలనుకొని, సక్రమముగా నడుచుకొను ఇట్లయిన చేయాలి లేదా అతనిని తీక్కడ నుండి వేరే జిల్లాకుకు, బదిలీచేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి.

హైదరాబాద్ 12-9-1968

ఇట్లు జిల్లెళ్ళ

శ్రీ అల్లూరి జీవిత చరిత్ర

ఆర్యా!

స్వతంత్రసమరయోధుడు, విప్లవ వీరుడు, స్వామ్యవాద నవసమాజశాపుకుడు, ప్రజాస్వామ్యవాది, ఆంధ్ర ప్రజల అభిమానమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అగ్రనాయకులు. కీ॥శే॥ శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి జీవిత చరిత్రను వారి సంస్మరణార్థము ప్రచురించుటకుగాను భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యగారి అధ్యక్షతనుఒక సలహా సంఘము ఏర్పడినది. ఆంధ్ర, ఆంగ్ల భాషలలో వారి చరిత్రను వెలువరించుటకు చురుకుగా ప్రయత్నములు సాగుచున్నవి.

గ్రంథసంకలన కర్తలుగా శ్రీ యెర్రమిల్లి నరసింహారావు, (శ్రీ అల్లూరి సీతారామరాజు చరిత్ర గ్రంథకర్త) శ్రీ పరకాల శేషావతారం ఎం.ఎల్.ఏ. శ్రీ సి. హెచ్. మూర్తిరాజు ఎం. ఎల్. ఎ. గార్లు వ్యవహరించుచున్నారు.

శ్రీ అల్లూరివారి చిత్రాలు, సహచరులు, ఆప్తులు, వారికితెలిసిన విశేషాలను, స్మృతులను అభిప్రాయాలను, చిత్రములను శ్రీ పరకాల శేషావతారం ఎం.ఎల్.ఎ. నర్సాపురం-పశ్చిమ గోదావరి జిల్లా చిరువామాకు పంపి సత్వర గ్రంథ ప్రచురణకు తోడ్పడగోరుచున్నాను.

ఇట్లు

పరకాల శేషావతారం

నర్సాపురం

అల్లాదుర్గం నుండి హైద్రాబాదుకు మరో బస్సు వేయాలి

ఆర్యా!

అందోలుతాలూకా అల్లాదుర్గము స్టేజినుండి హైదరాబాదుకు వెళ్ళుటకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం వరకు బస్సులు లేనందున ప్రయాణీకులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నది ఇక్కడ బ్లాకు మొదలగు ప్రభుత్వకార్యాలయములు, పారిశ్రామిక తదితరసంస్థలు యున్నందున యిక్కడికి వచ్చిపోవువారలు హెచ్చు. కావున ఆర్.టి.

25 కారు
బసంత్
(హైదరాబాదు)
లవకిశ
పి. పుల్లయ్య, పి. పుల్లయ్య
రోజు 3 ఆటలు
మ. 2.45 గం. 6.45 గం. 9.45 గం.

మెసర్స్ కల్యాణసూర్యనారాయ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, సెప్టెం 13
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	56-00 60-00
గుజ్జులు	58-00 63-00

నేటి రాత్రి నేటి రాత్రి
అవతార పురుషుని అంతర్యాన్ని కూడా మత్తెక్కించిన
అమోఘ ప్రేమను రూపించిన సంగీతమయ చిత్రం
చెంచులక్ష్మి
(తెలుగు)

దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి.
కమల్ టాకీస్
హైదరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30

నేటి రాత్రి నేటి రాత్రి
అబాలగోపాలమూ ఎల్లకాలాలా ప్రశంసించే
మహోజ్జ్వల జానపద చిత్రం
గురుదత్ రజతోత్సవ చిత్రం
చౌధ్వీ (కా చాంద్
(పూర్తి నిడివి రంగుల చిత్రం)
దర్శకత్వం: ఎమ్. సాదిక్
సంగీతం: రవి
పాటలు: షకీల్
తా: వహీదా రెహమాన్, గురుదత్, రెహమాన్, మినోముంతాజ్, జానీవాకర్.
ప్యాలెస్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

11 వ వారం!
కౌసల్య ప్రొడక్షన్స్:
మంచి రోజులు వస్తాయి
రీగల్ - ఖైరతాబాద్
రాహత్ - ముషీరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
2వ వారం భారత్ - మహబూబ్‌నగర్
ప్రభాత్ - నిజామాబాద్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!



రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30



హైదరాబాద్-ఎ

ఆదివారం సెప్టెంబరు 15

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: విజయవాడ నుండి రిలే 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా 7-15 సంగీత శిక్షణ, 7-30 అమర వాణి సంస్కృత కార్యక్రమం, 7-45 మంచాల జగన్నాథరావు: వీణ, 8 00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు: బృందగానము, 8-20 మంచాల జగన్నాథరావు: వీణ, 8-45 పిల్లలకు పాటలు (ఉర్దూ), 9-00 బచ్చోంకే లియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రాదేశిక్ సుగంసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం పిల్లల కార్యక్రమము, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి నగర శోతలకు, 7-00 తె-వా, 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్వీయ కవిత (ఉర్దూ), 7-30 ప్రసంగము (ఉర్దూ), 7-40 విరామ సంగీతము. 8-00 చిత్ర సీమ, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 మంచాల జగన్నాథరావు: వీణ, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

42 02 మీ (7140 కిలో సై)

మ॥ 2 10 అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ 4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామ స్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-30 వాద్య గోష్ఠి, 7-45 లలిత సంగీతం: వి వసంత, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 సంగీతామృతము ఎమ్.ఎల్. వసంత కుమారి, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమం, 7-45 త్యాగరాజకృతి, సమామ్నాయం ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాలబెల్లి పిల్లల కార్యక్రమం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మన్నార్‌గుడి సావిత్రి అమ్మాళ్: గోటువాద్యం, 1-00 రంగవల్లి, స్త్రీల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-00 దర్పచూర్ణ నాటిక శరచంద్ర ఛట్టర్జీ నవల నాధారముగా రచన, నిర్వహణ: సత్య, 4 00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము బావగారి కబుర్లు, 7-30 బావలి కృష్ణమూర్తి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 ఈ నెలపాట, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీత; కే. ప్రియంవద: 10-00 మన్నార్‌గుడి సావిత్రి అమ్మాళ్, గోటువాద్యం, 10-10 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

29 నెంబర్లు	54-00 58-00
దొడ్డుబియ్యం	48-00 53-00
బసంగి	53-00 55-00
నానకరాములు	60-00 64-00
బంగారు తీగెలు	70-00 72-00
గొట్టెబియ్యం	48-00 51-00
24 నెంబర్లు	70-00 71-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 70 00
కొత్త సాంబర్లు	65-00 77-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 61-00
వచ్చబొన్నులు	33-00 35 00
చప్టిబొన్నులు	29-00 37-00
తెల్లబొన్నులు	40-00 45-00
పసుపు	140-00 145-00
కందులుపెద్దవి	70-00 75-00
కందులుచిన్నవి	68-00 71-00
మినుములు	58-00 65-00
సెనగలు	46-00 51-00
పెసలు	34-00 48-00
ఉలవలు	29-00 30-50
బెల్లం	115-00 125-00
మిరపకాయలు	180-00 270-00
యెల్లిగడ్డ	75-00 85-00
చింతపండు	45-00 65-00
ఉల్లిగడ్డ	20-00 26-00
తెల్లనువ్వులు	80 00 100-00
ఆముదాలు	58-00 59-00
ధనియాలు	60-00 70-00
కుసుమలు	45-00 48-00
ఇలాచిపల్కు పెద్దది	115-00 120-00
ఇలాచిపల్కు సం॥1కి	85-00 87-00
బన్సీగోధుమలు	51-00 65-00
శర్బతిగో	51-00 57-00
కందిపప్పు పెద్దది	95-00 96-00
కందిపప్పు చిన్నది	87-00 89-00
సెనగపప్పు	56-00 62-00
మినుపపప్పు	85-00 90-00
పెసరపప్పు	59-00 60-00
పల్కు నూనె 10కిలో	20-00 20-00
కల్నిపిండి	26-50 26-56

గ్రామ వలంటీరు దళాలు

పటిష్ఠం చేయడానికి చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెం 13

గ్రామవలంటీరు దళం పథకం నిర్వహణ, యితర స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలతో సమన్వయం విశాలముగా లభించిన కాయకష్టాన్ని పూర్తిగా వినియోగం మొదలయిన విషయాలను కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వ శాఖ నిరంతరంగా పరిశీలిస్తూ వుంటుంది.

గ్రామ ప్రజలకు రక్షణ కృషిలో పాల్గొనే అవకాశాన్ని కల్పించి జాతీయ రక్షణ శక్తిని పెంపొందించడానికి గ్రామ వలంటీరు దళ పథకము రూపొందించబడింది. గ్రామప్రజలలోని దృఢకాయులైన వయోజనులందరికీ ఈ పథకము వర్తింపదేయబడుతుంది. గ్రామప్రజలు విశాలముగా యివ్వగలిగిన కాయకష్టం ప్రాతిపదికగా ఈ పథకము రూపొందించబడింది.

గ్రామ వలంటీరు దళం, రక్షణ శ్రామిక బ్యాంకుల కార్యక్రమాల ప్లానింగు, నిర్వహణ, సమన్వయ బాధ్యతలు పంచాయతీలకూ, పంచాయితీ రాజ్యసంస్థలకూ అప్పగించడము జరిగింది. గ్రామములోని దృఢకాయులయిన వయోజనులంతా సాలుకు కనీసము 126 రోజుల కాయంష్టాన్ని నిరాళముగా యివ్వాలి. గ్రామ వలంటీరు దళ పథకానికి జనవరి 26న ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్రప్రభుత్వాలన్నీ ఆ పథకాన్ని ఆమోదించాయి. ఆ కార్యక్రమం వివిధ దళములలో అమలులో వున్నది. ఆ దళం సభ్యుల సంఖ్య యిప్పుడు 1.6 కోట్లకు పెరిగింది. రక్షణ శ్రామిక బ్యాంకుకు 66 కోట్ల పురుషుల పనిరోజులు, శ్రమకు బదులుగా లభించిన రు. 8 లక్షల నగదు వున్నాయి. ఈ పథకానికి లభించిన ప్రోత్సాహం సంతృప్తికరముగా వున్నా, రక్షణ శ్రామిక బ్యాంకు సాధనసంపత్తిని ఆశించినంతగ ప్రయోజనకరంగా వినియోగించుకోడంలేదు. రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ యీ సమస్యలను పరిశీలిస్తున్నాయి.

ఈ పథకం అమలులో ఈ ఎనిమిది నెలలనుంచీ కొన్ని కొత్త సమస్యలు ఎదురయినాయి. గ్రామ వలంటీరు దళ సభ్యుల సంఖ్యకూ, రక్షణ శ్రామిక బ్యాంకు సభ్యుల సంఖ్యకూ 1.6 కోట్లు తేడా వుంది. ఆ బ్యాంకుకు చెందిన 66 కోట్ల పురుషుల పనిదినాలలో 8 లక్షలు మాత్రం వినియోగించుకోబడ్డాయి.

ఈ కార్యక్రమం నిర్వహణ సమన్వయాల విషయములో పంచాయతీలు ప్రముఖ పాత్ర వహించగలవనీ, ప్రభుత్వయంత్రాంగం తగినట్లుగా పటిష్ఠము చేయడం జరిగిందనీ వలంటీరు దళంలో చేర్చుకోడానికి సాలుకు కనీసము 12 పురుషదినాలు విరాళముగా యివ్వాలన్న ముందు షరతు పాటించేందుకు రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి చర్యలు తీసుకోబడ్డాయి.

గ్రామ వలంటీరు దళం స్వరూప స్వభావాలను పరిశీలించడానికి కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రామ్‌సుభాగ్ సింగ్ అధ్యక్షత క్రింద ఒక సంఘము నెలకొల్పబడింది. పైన పేర్కొన్న సమస్యలను ఈ సంఘం కూడా సమీక్షిస్తుంది. రక్షణశ్రామిక బ్యాంకు సాధన సంపత్తి పూర్తి వినియోగం విషయాన్ని కూడా యీసంఘం పరిశీలిస్తుంది. వ్యవసాయరంగంలో అభ్యుదయానికి అడ్డుతగులుతున్న పాలక విషయక కారణాలను పరిశీలించడానికి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ అధ్యక్షత క్రింద మరొక సంఘం నెలకొల్పబడింది. ఈ రెండు సంఘాల సిఫార్సులు రాగానే ప్రభుత్వం సముచితమైన చర్యలు తీసుకొంటుంది.

బొంబాయిలో ట్రాఫిక్ నేరాల వల్ల ఆదాయం

సాలీనా ప్రభుత్వ ఖజానాకు రు. 5 లక్షలు

బొంబాయి, సెప్టెం 13

ట్రాఫిక్ నిబంధనల సరిగా పాటించని వారికి విధించే జరిమానాల వల్ల మహారాష్ట్రప్రభుత్వ ఖజానాకు సాలీనా ఐదులక్షల రూపాయల ఆదాయము బొంబాయినగరము నుండి వస్తున్నది. బొంబాయినగర పోలీసు అందించిన లెక్కల ప్రకారం ప్రతినెలా కనీసం 14 వందల మోటారు డ్రైవర్లకు కొద్దిపాటి శిక్షలయినా పడుతుంటాయి. మత్తుపదార్థాల క్రింగి మోటారుశకటాలు నడపడం ఎక్కువ స్థితిలో తీసుకొని వెళ్లడం ముందు పోయే శకటాల దాటవేసుకొని వెళ్ళడము, పోలీసు సిగ్నల్స్‌ను పాటించకపోవడం, మోటార్లు ఉచితగూడని స్థలాలలో ఉంచడం, నిళ్ళ బ్రాన్ని పాటించవలసిన ప్రదేశాలలో పాటించకపోవడం లాంటి నేరాలు తరచుగా జరుగుతుంటాయి.

ట్రాఫిక్ నేరాలకు సాధారణముగా విధించే జరిమానాలు రు. 10 నుండి 50 వరకు వుంటాయి.

కొత్తగూడెం బొగ్గు గనులలో సమ్మె

కొత్తగూడెం, సెప్టెం 13

ఈనెల 11 వ తేదీ మొదటి షిఫ్టు నుండి ఐదవగనిలో పని మానివేసిన బొగ్గుకట్టర్లు నిన్న ఉదయం 10-30 గంటలకు నిర్నిబద్ధంగా పనిలో ప్రవేశించారు.

బొగ్గుకట్టర్ల గ్యాంగును ఐదునుండి నాలిగింటికితగ్గించుటకు మేనేజిమెంటు నిర్ణయించినందువల్ల వీరు సమ్మె చేశారని తెలుస్తున్నది. ఈ సమ్మె వల్ల దాదాపు 15 వందల కార్మికులకు పని లేకుండా అయింది. సెప్టెంబరు 11వ తేదీ నుండి వెంకటేశ్వర ఖని ఫిల్లర్లు గూడా పనిమానివేశారు వీరు తాము గంగలో పనిచేయడానికి ఎక్కువ టయిము కావాలని కోరారు. మేనేజిమెంటు ఇందుకు అంగీకరించలేదు.

గద్వాల వార్తలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

గద్వాల, సెప్టెం 13

ఆగస్టు 8వ తేదీ నాడు అలంపూర్ తాలూకా రాజోలి గ్రామములో అక్కడి పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ కె. సూర్యారావు బదిలీ అయిన సందర్భంగా గ్రామస్తులు పిడోకులు సభ చేసినారు. అక్కడి రిక్రియేషన్ క్లబ్‌లో ఆ సందర్భంలో జరిగిన సన్మాన సభకు గ్రామ సర్పంచ్ శ్రీయుత కె. నాగేంద్రప్ప అధ్యక్షత వహించారు. స్థానిక ప్రముఖులు శ్రీ కె హంపయ్య శ్రీ సయ్యద్ నూర్ అహ్మద్ శ్రీ జి. కృష్ణారెడ్డిలు శ్రీ సూర్యారావు గుణగణాల నమీక్షిస్తూ వారి బదిలీకి విచారాన్ని వ్యక్తపరచినారు. గ్రామస్తులు అనేకులు సభలో పాల్గొన్నారు. అక్కడి సబ్ పోస్టుమాస్టర్ శ్రీ కృష్ణమూర్తి సభలో పాల్గొని జయప్రదము చేసిన అందరికీ అభినందనలు తెల్పినారు.

విధాన సభలో సి.ఐ.డి. వ్యక్తులు

వ్రాతపూర్వకంగా తాను అనుమతించనిదే ప్రవేశించరాదని పంజాబ్ స్పీకర్ నిషేధాజ్ఞ

చండీగఢ్, సెప్టెం 13

తన వ్రాతపూర్వకమైన అనుమతి లేనిదే సి.ఐ.డి. వ్యక్తులెవ్వరూ విధాన సభావరణలో ప్రవేశించరాదని పంజాబు స్పీకర్ ప్రబోధచంద్ర నేడు నిషేధాజ్ఞ జారీచేశారు, సి.ఐ.డి. వ్యక్తులు విధానసభలో ప్రవేశించడానికి అనుమతిస్తూ మునుపు ఇచ్చిన ప్యాసులన్నీ రద్దు పరచాల్సిందిగా కూడా ఆయన తన సిబ్బందికి ఉత్తర్వు చేశారు.

పంజాబ్ మాజీ స్పీకర్ శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్ మొన్న సభా హక్కుల తీర్మానం ప్రతిపాదిస్తూ విధాన సభావరణలోను, లాబీల్లోను ఇతర రాష్ట్రాల సి.ఐ.డి. వ్యక్తులు ప్రవేశించడము సభాహక్కులకు భంగకరమన్నారు. పేషుకుల గ్యాలరీలలోకి, ఎం ఎల్.ఏ. క్వార్టర్లలోకి కూడా సి.ఐ.డిల వారు ప్రవేశించి సభ్యుల రాకపోకలకు అడ్డంగా ఉంటున్నారనీ అతిథులను ఇబ్బంది పెడుతున్నారనీ ఆయన పేర్కొన్నారు. ఇది చాలా తీవ్ర విషయమనీ హోంమంత్రి ప్రకటన వినేవరకూ తాను నిర్ణయం తీసుకోననీ నిన్న స్పీకర్ చెప్పారు.

నేడు హోంమంత్రి శ్రీ మోహన్ లాల్ విధానసభలో సి. ఐ. డి. లను ప్రభుత్వం నిలిపిందనీ మునుపు కూడా శాసనసభా సమావేశాలప్పుడు ఇలా చేసి ఉన్నదనీ ప్రకటించగా స్పీకర్ శ్రీ ప్రబోధచంద్ర మంత్రి ఇలా ప్రకటిస్తారని తానసుకోలేదనీ గత 15 సంవత్సరాలుగా తానెన్నడూ ఇటువంటి ప్రకటన ఏ మంత్రినుండి వినలేదని ఇకపై తన వ్రాతమూలకమైన అనుమతిలేనిదే విధాన సభావరణలోకి సి.ఐ.డి. వ్యక్తులు ప్రవేశించే వీలులేదనీ ఉత్తర్వు చేశారు.

చైనా ఆరోపణకు భారత ప్రభుత్వ ఖండన

న్యూఢిల్లీ, సెప్టెం 13

భారత ఉత్తర సరిహద్దు మధ్య విభాగంలో గత జూన్, జులై నెలలందు చైనా భూభాగంలోని భారత సిబ్బంది చొచ్చుకొని వచ్చినదన్న చైనా ఆరోపణను భారత ప్రభుత్వము నిరాకరించింది.

1938 సెప్టెంబరు 4వ తేదీన భారత ప్రభుత్వం చైనాకు అందించిన నోట్‌లో ఈ ఆరోపణ కేవలము నిరాధారమైనదని ఖండించినది. జారా హుటి ప్రాంతంలోకి భారతసైనికులు ప్రవేశించి దేరాలు వేస్తున్నారని బార్డర్‌ల నిర్మిస్తున్నారని చైనా చేసిన ఆరోపణ సరికానన్నది. భారత ప్రభుత్వపు ఈ నోట్ నిన్న రాజ్యసభకు అందించబడినది.

శ్రీ గండిహనుమాన్ గుడివద్ద ఆంజనేయ పూజా ప్రతిష్ఠ

హైదరాబాద్, సెప్టెం 13

ఈమధ్య ఆకాశపురి పర్వతముమీద సుందరదాస్ అను ఒక సాధువు నిరశన వ్రతము, మౌనవ్రత ధారణ చేసుకుంటు దాదాపు రెండు నెలల నుండి ఒకగుహలోఉన్నారు. వారు 14-9-68 శనివారంరోజున అక్కడవున్న ఆకాశ ఆంజనేయులకు, హోమము, 24 గంటల భజన హైద్రాబాద్‌లో ఉన్న మొత్తం భజనమండళ్ల ప్రోగ్రాములు జరుగును.

ఈ పర్వతము హైద్రాబాద్‌లో ఎగువ ధూలిపేటలో శ్రీ గండి హనుమాన్ గుడి దగ్గర ఉన్నది. కనుక భక్తులందరు ఈసదవకాశమును జారవిడువక తప్పక వచ్చి భగవంతుని యొక్క తీర్థప్రసాదములు స్వీకరించి ఆంజనేయుల అనుగ్రహమునకు పాత్రులు కాగలరని అక్కడి భక్తజనమండలి కోరుచున్నారు.

రేపాలలో ఉట్లు పండుగ

రేపాల, సెప్టెం 13

కృష్ణాష్టమి సందర్భములో నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా రేపాల గ్రామంలో ఉట్లు పండుగ జరిగింది. స్థానిక గ్రామ వెలుగు సమాజం వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామములోని ప్రజలంతా ఈ వేడుకలలో పాల్గొన్నారు.

పాకిస్తాన్ చైనాతో స్నేహం చేయకపోవచ్చు

ప్రెసిడెంట్ కెన్నడీ అభిప్రాయం

వాషింగ్టన్, సెప్టెం 13

పాకిస్తాన్ కమ్యూనిస్టు చైనాతో మిత్రత్వాన్ని వెరపుతుందని తాము భావించడంలేదని ప్రసిడెంట్ కెన్నడీ నిన్న పత్రికాసమావేశంలో అన్నారు

భారతదేశం విపరీతముగా సైనిక బలాన్ని పూరించుకొన్న పాకిస్తాన్ తప్పనిసరిగా చైనాతో మిత్రత్వాన్ని పెంచుకొనకతప్పదని ప్రసిడెంట్ ఆయూబ్‌ఖాన్ అనడాన్ని కెన్నడీ దృష్టికి తేగా పై విధంగా అన్నారు.

చైనా దాడిని తట్టుకోవడానికి భారత దేశాన్ని బలపరచవలెనని భారతదేశం భిన్నభిన్నమైన ప్రపంచ రాజ్యాలకు గొప్పనష్టం వాటిల్లగలదని కెన్నడీ అన్నారు.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సబార్డినేట్ సర్వీసులో (ఆంధ్ర ప్రాంతానికి 8; తెలంగాణ ప్రాంతానికి 6) రు. 180-7½-210-10-280-15-350 మరియు అలవెన్సులతోగల వేతనపు స్కేలులోగల 14 డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ల పదవులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పదవులు తాత్కాలికము అయితే భాయపరుచబడవచ్చును.

విద్యా యోగ్యతలు:

(ఎ) ఫార్మసీ లేక ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీలో డిగ్రీలేక యూనివర్సిటీయొక్క ప్రత్యేక సర్టిఫికెట్టుగా ఫార్మస్యూటిక్స్‌తో కెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగియుండవలెను.

"లేక"

(ఎఎ) గ్రేట్ బ్రిటన్ ఫార్మస్యూటికల్ సొసైటీచే మంజూరయిన ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ డిప్లొమా కలిగియుండవలెను.

(బి) దిగువ నుదాహరించిన లేబొరేటరీలో కనీసం ఒక సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణతో యూనివర్సిటీ యొక్క మెడిసిన్ లేక సైన్సులో గ్రాడ్యుయేట్.

(i) డ్రగ్స్ చట్టంక్రింద నియమింపబడిన ప్రభుత్వ ఎనలిస్టు.

"లేక"

(ii) కెమికల్ ఎగ్జామినర్.

"లేక"

iii) గ్రేట్ బ్రిటన్ (ఇంపాంచి) కెమిస్ట్రీయొక్క రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఫెలో.

వయస్సు: అభ్యర్థి 30 సంవత్సరముల లోపు వయస్సు కలిగియుండవలెను.

నివాసము: తెలంగాణ ప్రాంతంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా నియామకమునకు ముల్కీ సర్టిఫికెట్ కలిగియున్నవారే అర్హులు. ముల్కీ అభ్యర్థి లభించని యెడల తెలంగాణ ప్రాంతంలోని పదవికి నాన్-ముల్కీ అభ్యర్థి ఎన్నిక జరుగును. ఈ నియామకం ప్రభుత్వంచే 1959 నిబంధనల (నివాసమునకు) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ 3వ నిబంధన సడలింపునుబట్టి వుండును.

1. పుట్టిన తేది, యోగ్యతలు, అనుభవం, నివాసము, భాయమైనది, ప్రస్తుతపు అడ్రసులు మున్నగు వివరములు పేర్కొనుచు దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరితో వ్రాసివుండవలెను.

2. పైన పేర్కొనబడిన వాటికి సంబంధించిన సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ ఆఫీసర్‌చే రూఢిపరుచబడి దరఖాస్తువెంట జతపరుచవలెను. ఒరిజినల్ డాక్యుమెంట్లు పంపనవసరంలేదు.

3. దరఖాస్తు "ది డ్రగ్స్ కంట్రోలర్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ హైదరాబాద్"కు అడ్రసుచేస్తూ కవరుపైన "డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పదవికి దరఖాస్తు" అని పేర్కొనవలెను. దరఖాస్తులు డ్రగ్స్ కంట్రోలర్‌కు 30-9-1968 లోపు అందజేయవలెను.

4. దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చుపై "డ్రగ్స్ కంట్రోలర్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్" సమక్షమున ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

(సం) ఎ. టి. ఎమ్. అబ్దుల్ ఖాదర్
డ్రగ్స్ కంట్రోలర్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-దక్కన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుపోషణశాఖ ఆంధ్రప్రదేశ్
పశువుల వేలం నోటీసు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డైరీఫారం, కరీంనగరంలో ఆదివారం తేది 22-9-68 న ఫారం ఆవరణలో ఉదయం 11-00 లకు పేరు పొందిన మేలురకపు పశువులు అనగా ముర్రాజాతికి చెందిన బఱ్ఱెలు, దూడలు మరియు మాల్వీజాతికి చెందిన ఆవులు, ఎద్దులు, కోడెదూడలు, పెయ్యదూడలు సుమారు 34 పశువుల వరకు వేలం వేయబడును. వలయువారు వేలమునకు ముందుగా రూ. 100/- లు డైరీఫారం ఆఫీసులో డిపాజిట్టు కట్టవలెను. తక్కిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఈ క్రింది వారిని కలుసుకొని తెలుసుకొనవలెను.

యం. రామరావు
సూపర్నెంటెంట్, కాటిలిజెనెడింగ్ ఫారమ్
కరీంనగర్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్యారడైజ్ - సికింద్రాబాదు
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-30, 9-30.

—వాణి విడుదల

15 వందల మైళ్ళ పైప్ లైను

మాస్కో, సెప్టెం 13

అఫాన్ సరిహద్దుకు సమీపంలో గల మధ్య ఆసియా ఎడారి నుండి 15 వందల మైళ్ళ పొడవు గొట్టం ద్వారా ఖనిజ వాయువు దక్షిణ ఉరల్స్ లోని పరిశ్రమకు చేరవేయడానికి కృషి జరుగుతున్నది.

ఫిలిప్పైన్స్‌కు తుఫాను తాకిడి

మనిలా, సెప్టెం 13

ఫిలిప్పైన్స్‌కు ఈ మధ్య తగిలిన తుఫాను దెబ్బవల్ల 17 మంది మరణించారు. మధ్య లుజాన్ ప్రాంతంలో చాలా ప్రాంతాలు జలమయమైనవి.

పంటలు అస్తి దాదాపు 5 లక్షల పెట్రోలింగ్ లని అంచనా వేయబడుతున్నది.

నేటి రాత్రి నేటి రాత్రి

ఉత్తమ వినోదచిత్రమని మరోసారి నిరూపించబడినది.

జెమినీస్:

ఇన్‌సానియత్

(కొత్త ప్రింటు)

తా॥ దిలీప్‌కుమార్, వీనారాయ్, దేవానంద్, ఆగ, సిప్పి.

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్ సంగీతం: సి. రామ్‌చంద్ర

మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

దీపక్: హైదరాబాద్, అంజలి: సికింద్రాబాద్ మరియు రంధ్రాలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

హైదరాబాద్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శనలు యీ చిత్రంలో చూడండి!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

భువనేశ్వరి

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

100 వ రోజు

కుటుంబములకు ఉత్తమవినోదాత్మకమైన సంగీతమయ చిత్రం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు) భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి, ఓంప్రకాశ్.

నిర్మాత: ఎస్. వాసుదేవమేనన్. పాటలు: రాజేంద్రకృష్ణ.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్-హైదరాబాద్.

ఆటలు: 3-15, 6-15, 9-30 గం.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

పాపన్నపేట హైస్కూల్ దుస్థితి: విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన

మెదక్ జిల్లా పరిషత్తు మౌనం

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, సెప్టెం 13

అందోలు తాలూకాలోని పాపన్నపేట హైస్కూలు స్థితి రోజు రోజుకు క్షీణిస్తున్నది. ఈ హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ. ఏసురత్నం (బి. ఏ ఇన్ ఛార్జి హెడ్ మాస్టరుగా ఉన్నప్పుడు బదిలీఅయినది. నీరి స్థానములో ఒక మెట్రిక్ లేటు ఉపాధ్యాయుడు వచ్చాడు. ఇంగ్లీషు, సైన్సు, లెక్కలు బోధించే వారులేరని విద్యార్థులలో అసంతృప్తి చెలరేగి పట్టణ ముఖ్యవీధులగుండా ఊరేగింపు తీయటము, శ్రీ. ఏసురత్నం బదిలీని రద్దుచేయాలని కోరడము గోలకొండ పత్రిక పాఠకులకు విదితమే. తదుపరి గ్రామ ప్రముఖులు, విద్యా కమిటీ సభ్యులు, సెలవుమీద వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. పాచ్. రోశయ్య రాగానే కలుసుకొని విద్యార్థులకు సంజాయిషీ చెప్పి సమ్మె విరమణ గావించినారు. తర్వాత గ్రామ ప్రముఖులకు కొందరు ఉపాధ్యాయులకు మధ్య పొత్తు కుదురక స్థానిక ప్రజలు ఉపాధ్యాయులపై అధికారులకు ఆరోపణలు తెలియచేసినట్లు తెలుస్తున్నది. దానిపై ఉపాధ్యాయులలో అసంతృప్తి పెరిగి స్కూల్ అధ్వాన్నముగా మారినదని తెలుస్తున్నది. ఇట్టి విషయములను అపవాదాగానము చేసుకొని కొందరు ఉపాధ్యాయులు బదిలీ క్రయించుకొన్నట్లు తెలిసినది.

మరికొందరు ఉపాధ్యాయులు తమ బదిలీల విషయంలో ప్రయత్నాలు జరుపుచున్నారట. ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. పాచ్. రోశయ్య తబాదిలా అయినట్లు తెలుస్తున్నది. విద్యార్థులు టి. సి లు యివ్వమని దరఖాస్తు పెట్టుకున్నారు. హెడ్ మాష్టరు చార్జి యివ్వకముందే, టి. సి. లు యిచ్చి వెళ్లాలని పట్టుబట్టారు. టి.సి.లు యిచ్చిన ఎడల స్కూలు స్థితి మరింత దిగజారగలదని గ్రామస్థులు వత్తిడి చేయటము జరిగినదని వినికిడి. యిట్టి విషయాన్ని యీ నెల 11 వ తేదీన శ్రీ రాజారాంచంద్రారెడ్డి పరిష్కరించుటకు ఉపాధ్యాయులతోనూ గ్రామ ప్రముఖులతో సమాలోచనలు జరిపినట్లు తెలిసినది.

విద్యా శాఖాధికారులు, తగు చర్య తీసుకొనవలయుననీ, ఇట్టి ఆందోళనకు కారణాలు తెలుసుకొనవలయునని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ స్కూలు విషయములో యింత అలజడి జరిగినా మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఏ చర్య గైకొనకపోవడము శోచనీయమని ప్రజలు భావిస్తున్నారు.

అల్లూరికి జోగిపేట ప్రజల జోహార్లు

శివాజీ గల్లీలోనున్న కాంగ్రెసు సేవాదళ్ కార్యవర్గ సమావేశము యీ నెల 9 వ తేదీన సమావేశమై మాజీ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మరణమునకు సంతాపము ప్రకటిస్తూ తీర్మానము గావించిరి.

ఈ సమావేశమునకు శ్రీ జొన్నాడ మల్లయ్య అధ్యక్షత వహించిరి.

సపరణ

ఈ నెల 7 వ తేదీ 4 వ పేజీ ఆరవకాలంలో బల్వంతరావు పరోపకారి అడ్వొకేట్ ప్రకటనలో బంగ్లా నెంబరు కొత్త 3-1-56, 57 గా గమనించవలెను.

అందోలు తాలూకాలో 14 వేల సంతకాల సేకరణ

అందోలు తాలూకా రైతు సంఘం పక్షమున యీ తాలూకా ప్రజలను అధిక ధరలకు, అధిక పన్నులకు, నిర్బంధ పొదుపు పథకానికి నిరసనగా 14 వేల సంతకాలు సేకరించి ఢిల్లీ పార్లమెంటులో అందజేయుటకు తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ మహ్మద్ మౌలానా యీ నెల 7 న బయలుదేరి వెళ్ళినారు.

రాజ్యసభలో దేశ రక్షణపై వచ్చే వారం చర్చ

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 13

నేఫా విచారణ నివేదికపై రక్షణ మంత్రి ప్రకటన, దేశ సరిహద్దుల రక్షణకు చేయబడిన సన్నాహాలపై రాజ్యసభ వచ్చేవారంచర్చిస్తుందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిసత్యనారాయణ సిన్హా ప్రకటించారు. ఎ. డి.మణి, ఎ.బి. వాజ్‌పాయ్ ప్రతిపాదనపై రాజ్యసభలో ఈ చర్చ కొనసాగుతుంది. పార్లమెంటు ఉభయ సభలు సెప్టెంబరు 21 వరకు సమావేశమవుతాయి.

భారత రక్షణ నిబంధనాల క్రింద కొందరు వ్యక్తుల నిరంతరంగా నిర్బంధించి ఉంచడంపై భూపేశ్ గుప్త ప్రతిపాదనను సభ ఈ నెల 19 వ తేదీన చర్చిస్తుంది.

వచ్చే వారం రాజ్యసభ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నివేదికల చర్చిస్తుంది.

రాజ్యసభలో దేశ రక్షణపై వచ్చే వారం చర్చ

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సత్యనారాయణ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 13

నేఫా విచారణ నివేదికపై రక్షణ మంత్రి ప్రకటన, దేశ సరిహద్దుల రక్షణకు చేయబడిన సన్నాహాలపై రాజ్యసభ వచ్చేవారంచర్చిస్తుందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రిసత్యనారాయణ సిన్హా ప్రకటించారు. ఎ. డి.మణి, ఎ.బి. వాజ్‌పాయ్ ప్రతిపాదనపై రాజ్యసభలో ఈ చర్చ కొనసాగుతుంది. పార్లమెంటు ఉభయ సభలు సెప్టెంబరు 21 వరకు సమావేశమవుతాయి.

భారత రక్షణ నిబంధనాల క్రింద కొందరు వ్యక్తుల నిరంతరంగా నిర్బంధించి ఉంచడంపై భూపేశ్ గుప్త ప్రతిపాదనను సభ ఈ నెల 19 వ తేదీన చర్చిస్తుంది.

వచ్చే వారం రాజ్యసభ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నివేదికల చర్చిస్తుంది.

జపాను పరిసేద్యంలో నిజామాబాద్‌కు అగ్రస్థానం

నిజామాబాద్, సెప్టెం 13

నిజామాబాద్ జిల్లాలోని రెండు లక్షల ఎకరాల భూమిలో దాదాపు 101537 యెకరాల పొలం మేరకు జపాన్ పద్ధతిన పరిసేద్యం చేయబడుతున్నది. జపాన్ పరిసాగు ద్వారా అధునాతన పద్ధతిలో సేద్యం చేస్తున్న తెలంగాణా జిల్లాలన్నింటా నిజామాబాద్ జిల్లా అగ్రస్థానం వహిస్తున్నదని పేర్కొనబడుతున్నది. ఈ పద్ధతి పరిసేద్యంవల్ల కలుపుమొక్కలు పరివేతకు ఖర్చు ఎక్కువ కాదనీ, ఉత్పత్తిలో 20 శాతం పెరుగుతుందని తెలుస్తున్నది.

లోకసభలో విదేశాంగ విధానంపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఈ నెల 16 వ తేదీన ప్రభుత్వ విదేశాంగ విధానం అంతర్జాతీయ పరిస్థితులపై లోకసభ చర్చ జరుపుతుంది.

వచ్చేవారం నేఫా పరాజయాలు దేశ రక్షణ సన్నాహాలపై రక్షణ మంత్రి చేసిన ప్రకటన గూడా లోకసభలో చర్చకు వస్తుంది. లోకసభ సమావేశం సెప్టెంబరు 21 న గూడా జరుగుతుంది.

దొంతి పాఠశాలలో 11 వ తరగతి ప్రారంభం

నర్సాపూర్, సెప్టెం 13

సెప్టెంబరు 10 వ తేదీన దొంతి గ్రామ పాఠశాలలో 11 వ తరగతి ప్రారంభోత్సవము శ్రీ రాజా వెంకట గోపాలరెడ్డి ఆధ్వర్యమున జరుపబడినది. 11 వ తరగతి శ్రీ యం. బాగారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షులచే ప్రారంభించబడినది. శ్రీ ఆర్. మనోహరం హెడ్ మాష్టర్ మాదిరి పాఠము నిచ్చిరి. శ్రీ రాజా వెంకట గోపాలరెడ్డి సన్మాన పత్రమును జిల్లా పరిషత్ అధ్యక్షులకి సమర్పించిరి. ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను చదివిరి. శ్రీ గుండం వీరయ్య మాజీ ఎ. ఎల్. ఏ. నర్సాపూర్ శ్రీ సి. జగన్నాథరావు సమితి అధ్యక్షులు ఉపన్యసించిరి. బి. డి. ఒ. నర్సాపూర్ తదితర స్థానిక ఆఫీసర్లు అభ్యర్థిని పంపిరి. కార్యక్రమములో పాల్గొనిన వారందరికి యస్. ఇ. ఒ. అభినందనలు తెలిపిరి.

మశూచి నిర్మూలనకు టీకాలు

ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెం 13

మూక ఉమ్మడిగా టీకాలువేసే కార్యక్రమాన్ని త్వరితంగా నిర్వహించాలనీ, ముఖ్యంగా యీ నెల 25 వ తేదీన ప్రారంభమయ్యే మశూచి నిర్మూలనవారోత్సవంలో యీ కార్యక్రమంపట్ల పెద్దు శ్రద్ధవహించవలసి వుందనీ, యీ కృషిలో పార్లమెంటు సభ్యులు తోడ్పడాలనీ కేంద్ర ఆరోగ్య మంత్రి, డాక్టర్ సుశీలానయ్యర్ ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

జనాభాలో 82 శాతానికి టీకాలు వేయబడిన జిల్లాలలో మశూచి తాండవ లేదనీ, కాని చాలా జిల్లాలలో యింత వరకూ 40 శాతం జనాభాకు మాత్రమే మశూచి నివారణ టీకాలు వేయబడ్డాయనీ, యిదిసంతృప్తికరంగా లేదనీ, అట్టి జిల్లాలలో మశూచి నిర్మూలన వారోత్సవంలో యీ టీకాల కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని ఆమె ఉద్బోధించారు.

ఈ కృషిలో వైద్య విద్యార్థులు, పాఠశాలోపాధ్యాయుల, గ్రామ సేవకుల, వైద్యుల సహాయ సహకారాలను స్వీకరించాలనీ, యీ కృషిలో తోడ్పడే పాఠశాలోపాధ్యాయులకూ, యితర స్వచ్ఛంద కార్యకర్తలకూ స్వల్పంగా డబ్బు ముట్టచెప్పవచ్చునని ఆమె సూచించారు.

రైల్వే ఇంజినీరు బర్తరఫు

న్యూఢిల్లీ, సెప్టెం 13

ఆగ్నేయ రైల్వేకు చెందిన ఒక జిల్లా ఇంజనీరును కలకత్తా ప్రత్యేక పోలీసుశాఖ జరిపిన దర్యాప్తు ఫలితంగా విచారణజరిపి ఆయన్ను ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు. ఆ జిల్లా ఇంజనీరు ఒక్కలక్ష రూపాయల ఆస్తులు సంపాదించాడనీ. ఆయన ఆదాయపు వనరులకూ, ఆ ఆస్తులకూ ఎక్కడా పొంతనలేదనీ, ఆ ఆస్తులు పొందేముందు ప్రభుత్వానుమతి పొందలేదనీ, ఆ తర్వాతకూడా ప్రభుత్వానికి వెలియచేయ లేదనీ తెలిసింది.

శ్రీమతి సుచేతా కృపలానీకి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి?

లక్నో, సెప్టెం 13

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాస్థానంలో శ్రీమతి సచేతా కృపలానీ రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీకి నాయకత్వం వహించవచ్చని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీమతి కృపలానీ నిన్న ఢిల్లీనుండి లక్నోకు వచ్చారు. మంత్రివర్గం గ్రూపుతరపున ఆమె నాయకత్వం వహించవచ్చని కొన్నివర్గాలు ఊహాగానము చేస్తున్నాయి.

శ్రీమతి కృపలానీ, శ్రీ గుప్తా, ఇతర ప్రముఖనాయకులు పదిగంటలు సుదీర్ఘముగా సమాలోచనలు జరిపారు. అనంతరం ఆమె ఢిల్లీ తిరిగి వెళ్ళారు. నాయకత్వం వహించేవిషయమై విలేఖరులు ఆమెను ప్రశ్నించగా తాను అవిషయమై ఆలోచించలేదని చెప్పారు.

దేశములో ఆహారపరిస్థితి, ధరవరల విధానం

పార్లమెంటు సభ్యులచర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యులగోష్ఠి సంప్రదింపుల సంఘము ఇక్కడ సమావేశమై దేశంలో ఆహార పరిస్థితిని గురించి, ధరవరలకు సంబంధించిన ప్రభుత్వ విధానాన్ని గురించి చర్చ జరిపింది. సాంద్ర వ్యవసాయ పథకము ప్రగతినికూడా యీసమావేశము సమీక్షించింది.

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్, పార్లమెంటరీకార్యదర్శి శ్రీ అన్నాసాహెబ్ పిందేలుకూడా హాజరయ్యారు.

మాజీ ఆహార వ్యవసాయ మంత్రి, శ్రీ ఎస్. కె. పాటిల్ సేవను ప్రశంసిస్తూ ఈ సంఘం సమావేశారంభంలో ఒక తీర్మానము చేసింది. ఆయన పదవీ కాలములో ఆహార రంగములో క్లిష్ట పరిస్థితి ఏర్పడలేదని ఎంతో శక్తిసామర్థ్యాలతో ఆయన గురుతర బాధ్యతను నిర్వర్తించారనీ పలువురు సభ్యులు పేర్కొన్నారు.

ప్రధాన తృణధాన్యాలతోసహా అనేక వ్యవసాయోత్పత్తుల విషయములో ప్రభుత్వము ధరల హామీ విధానాన్ని అనుసరిస్తోందని ఈ సంఘానికి తెలియజేశారు. ఇది రైతులకు లాభదాయకమైన విధానము. వారు పెట్టుబడిగుబడిని సాధించేందుకుగాను తమ పంటకు ధర, నిర్దేశించిన కనీస స్థాయికి తగ్గదని ఈ విధానము కిదవారికి హామీ ఇవ్వబడుతుంది గోధుమ, బియ్యం, తొన్న, చెరుకు, పత్తి, జనపనార-వీటి విషయములో 1968-64వ సంవత్సరపు పంటకాలానికి హామీధరలు ప్రకటించబడ్డాయి. ధరల విధానాన్ని గురించి వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను గురించి ప్రభుత్వానికి సలహా లిచ్చేందుకుగాను వ్యవసాయోత్పత్తుల సలహా సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తోందని సభ్యులకు తెలియజేశారు.

వ్యవసాయోత్పత్తులకు ధరలు స్థిర పరిచేముందు ఉత్పత్తి ఖర్చులనుగురించి శాస్త్రీయ పరిశీలన జరపడము అవసరమని సభ్యులు సూచించారు. విశ్వవిద్యాలయాలూ, అట్టి తదితర సంస్థల ద్వారా ఈ పరిశీలన జరిపించవచ్చును.

వ్యవసాయ క్షేత్ర నిర్వాహక పరిశీలన నాలుగురాష్ట్రాలలో విశ్వవిద్యాలయాలూ వంటి ప్రైవేటు సంస్థల ద్వారా సాగుతోంది. ఈ పరిశీలన జరిపేందుకు ప్రతి రాష్ట్రములోనూ రెండేసి జిల్లాలనూ, ప్రతి జిల్లాలోనూ పదేసి గ్రామాలనూ ఎంచుకున్నారు. ప్రభుత్వము ఈ పరిశీలనకు ఆర్థిక సహాయమిస్తోంది.

సాంద్ర వ్యవసాయ పథకం

సాంద్ర వ్యవసాయ పథకాన్ని క్రమేణా విస్తృత పరుస్తున్నారని ఈ సంఘ సభ్యులకు తెలియజేశారు. సాంద్ర వ్యవసాయపథకములో క్షేత్ర ప్రణాళికా తయారీ ఒక భాగమనీ, రైతుల మేలిరకం విత్తనాలనూ, ఎరువులనూ, మేలిరకము పనిముట్లనూ వాడుక చేయడానికి మొక్కల రక్షణ పద్ధతులను అనుసరించడానికి ఈప్రణాళికల ద్వారా ప్రోత్సహించవీలవుతోందనీ, 1960-61లో ఇట్టి 45 వేల ప్రణాళికలను తయారుచేయగా, వాటిసంఖ్య 1961-62లో 2.19 లక్షలరూ. 1962-63లో 3.85 లక్షలకూ హెచ్చిందనీ వెల్లడించబడింది.

ఇతరచోటకూ సాధించిన ఫలితాలను సమీక్షించాలని కొందరు సభ్యులు సూచించారు. ఆ పని సాగుతోందనీ దాదాపు ఒక నెలలోగా అఖిలభారతాలు అందగలవని మంత్రి సమాధానమిచ్చారు.

చెరుకు ధర

చక్కెర దిగుబడినిబట్టి చెరుకు ధరను నిర్ణయించాలనే పద్ధతి 1963-64పంట కాలములోకూడా కొనసాగించబడుతుందనీ అయితే 1963-64 పంటకాలములో 9.4 శాతము చక్కెర వచ్చే చెరుకు ప్రాతిపదిక ధర మణుగుకు రూ. 1.62న. పైబడి నిర్ణయించబడిందని ఈ సంఘ సభ్యులకు తెలియజేశారు.

ఈ సమావేశములో చర్చకు వచ్చిన ఇతర అంశాలివి: సహకార సంఘాలు-సాంద్రవ్యవసాయ పథకం, చిన్నతరహా నీటివనరులు వ్యవసాయ రంగం యంత్రాలు, ఎరువులు, వ్యవసాయ పరిశోధనలు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

రి-కాల్ టెండర్ నోటీసు

1968-64 సంవత్సరమునకు దిగువ నుదాహరించిన లివరీస్, డ్రెసెస్ సప్లయికి కుట్టబడిన నమూనాలతోసహా సీల్డు టెండర్లు 27-9-1968 మధ్యాహ్నం 1-00 గం. వరకు దిగువ సంతకం చేసిన వారిచే తీసుకోబడి అట్టి వాటిని అదేరోజు సా॥ 3-00 గం. హాజరయిన టెండరుదార్ల సమక్షమున డిప్యూటీ కమిషనర్ చే తన కార్యాలయంలో తెరువబడును.

వరుస సంఖ్య	లివరీస్ అండ్ డ్రెసెస్	సంఖ్య	కోరబడిన డిపాజిట్ పైకం
1.	మ్యాన్ మజ్దూర్	197	రు. 264/-
2.	బాయ్ మజ్దూర్	32	
3.	వైట్‌మన్	43	రు. 100/-
4.	చౌకీదార్	223	
5.	క్లీనర్స్	6	
6.	స్టోర్స్ లస్కర్స్‌తో సహా	18	
	సర్వే లస్కర్స్	2	
7.	ప్లంబర్ ఫిట్టర్స్	2	
8.	కోల్ ఆపరేటర్స్	1	
9.	కారు డ్రైవర్	1	
10.	అసిస్టెంట్, కెమిస్టు	1	
11.	లాబ్ బాయ్	1	
12.	కోర్టు ఇన్‌స్పెక్టర్	1	
13.	పాలిక్యూషన్ ఇన్‌స్పెక్టర్	3	

కోరబడు అంశముల షెడ్యూలుతోసహా (మార్చుటకు వీలులేని) టెండర్ ఫారములు మరియు టెండర్ నిబంధనలు పనిరోజులలో కాపీకి రు. 1/- చెల్లించి మున్సిపల్ ట్రెజరీనుండి పొందవచ్చును. పైన చూపబడిన డిపాజిట్ పైకమును, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిటీ బ్రాంచీలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నాన్-మున్సిపల్ ఫండ్స్-వర్సస్ డిపాజిట్ అకౌంట్ క్రింద చెల్లించి చలాన్ కాపీని టెండరువెంట జతపరుచవలెను. సప్లయిలు టెండర్ వెంట పంపిన నమూనాలకు సమానమై, సమాధానమివ్వగలిగినవిగా వుండి తమ స్వంత ఖర్చుపైన హైదరాబాద్ బారుల్ సభా, మున్సిపల్ ఆఫీసు ఆవరణలో డెలివరీ చేయవలెను.

అజిత్ సింగ్

కమిషనర్.

నేడే చూడండి! ఆనందించండి!!

భక్తి, శక్తి, ముక్తిదాయకమైన మహత్తర చిత్రం,

సరిక్రొత్త బాణీలతో సంగీతం.

అతినూతనమైన నేపథ్య సంగీతం.

—: ప్లే బాక్ :—

ఘంటసాల, ఎమ్. ఎస్. రాజేశ్వరి, పి. లీల, సుశీల, ఎ. ఎమ్. రాజా, పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి మొ॥ వారు

మాటలు: ఎన్. జగన్నాథ్, సి. శివరామ్ పాటలు: మల్లాది

సంగీతం: వేలూరి కృష్ణమూర్తి

యీ మహత్తర చిత్రములో అనేక అపూర్వ సన్నివేశములెన్నెన్నియో కలవు.

1. కొండలు, నదులు, కీకారణ్యములు, క్రూరమృగములు, యిసుక తుఫానులు, అఖండ మనస్శక్తి చే దాటగలుగుట.
2. దున్నపోతుచే వేదము పలికించుట.
3. పాతాళ బావియందు పిశాచములు పారిపోవుట.
4. తగలబడుచున్నయి టిలో మంటలు అతిఆశ్చర్యకరముగ ఆరిపోవుట.
5. మహామంత్ర పులివాహన సిద్ధుడు, జ్ఞానేశ్వర్‌పై దండెత్తుట మొదలగు మహా, అఖండశక్తిమంతమైన సన్నివేశాలను మా పడితెరపై చూచి ఆనందించండి!

అనేక పత్రికల ప్రశంసలు పొందిన ఈ మహత్తర చిత్రం అశ్వాల గోపాలము చూచి తరించండి.

వి.యస్.యస్ ఫిలిమ్స్

జ్ఞానేశ్వర్ (తెలుగు)

సాగర్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

—బాక్సాఫీస్ పిక్చర్స్ విడుదల.

నగరంలో 'గ్రామోద్యోగ భవన్' స్థాపనకు నిర్ణయం

ఖాదీ బోర్డు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

హైదరాబాద్, సెప్టెం 13

దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయల పెట్టుబడితో హైదరాబాద్‌లో "గ్రామోద్యోగ భవనం" ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమలబోర్డు నిర్ణయించిందని అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపారు. వీలైనంత త్వరలో ఈ భవనాన్ని నెలకొల్పుతారు.

సాధారణ ప్రజలకు నిత్యావసరమయ్యే మేలిరకం సరుకులను ఈ గ్రామోద్యోగ భవనంలో నిల్వచేయనున్నట్టు ఆయన తెలిపారు.

ఒక సంవత్సర కాలములో ఖాదీ బోర్డు రాష్ట్రంలో 50 నుండి 65 వరకు ఖాదీ డిపోలు సంఖ్యను పెంచినదని, 1934 మార్చి అంతకలా 130 డిపోలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని సంకల్పించుకున్నట్టు తెలియజేశారు.

సికింద్రాబాద్‌లోకూడా ఒక గ్రామోద్యోగ భవనం ప్రారంభించేందుకు ఒక భవనాన్ని సంపాదించగలిగారని, వీలైనంత త్వరలో ఆ భవనానికి తగు సదుపాయాలు సమకూర్చడానికి చర్యలు గైకొన్నట్లు తెలియజేశారు.

చౌక ధరలకు ఖాదీ వస్త్రాలు ప్రజలు కొనుక్కోవడానికి వీలుగా జంటనగరాలలో మరి కొన్ని డిపోలను ప్రారంభిస్తున్నామనీ శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. వాటిలో ఒకటి సుల్తాన్‌బజార్‌లో, మరొకటి హైదరాబాద్, మూడవది చిక్కడపల్లిలో ఏర్పాటు కాగలవు.

Edited printed published by N. Narotham Reddy M. A. for the Golkonda publications Ltd at golkonda printning press Hyderabad A. p